On Republic Day the ceremonial parade was held and Rev. Father Principal took the salute. He told the cadets, about the present position of our country and the responsibility of every N. C. C. cadet, in guarding the nation. The parades for the regular cadets concluded with that day. The reserves who joined late were given intense training in foot drill and instruction on the working of the Rifle.



ANDHRA LOYOLA COLLEGE

An amount of Rs. 400/- was contributed towards the National Defence Fund by the Rifle cadets.

This year the N. C. C. Rifles progressed with rapid strides and I hope this will continue. The discipline and team work of our cadets is remarkable and I am sure they will prove worthy of their training.

S. U. O. M. PARDHASARADHI,

## REPORT OF THE N. C. C. INFANTRY

THE combined Cadre and Social service camp was held at Amaravathi, Guntur Dist. in last summer. Only 16 of our cadets under the command of Lt. G. Bulliah attended. They did well inspite of the scorching heat.

The recruitment for NCC infantry was started in early July 1962. The response from the students was very poor in the beginning of the year. The strength then was 137, out of the authorised strength of 209. The reasons are varied and wide. It was difficult for the P. U. C. students to spare time in the morning hours, and many of the III U. C. students left the NCC, to concentrate on their studies. Among the other degree classes, many are day-scholars, staying away from the calm atmosphere of the College campus. They could not attend regularly and punctually. So they dropped out of the rolls. Many of them did not realize the value of NCC. Only those staying in the College hostels have the benefit of the NCC training.

The strength of the NCC—Infantry increased considerably since the National Emergency was proclaimed in last October. In order to encourage the students, the Andhra University issued a circular saying that they would add 5% of marks to all the regular cadets. Fr. Principal convened a meeting of all the students and exhorted them on the importance and benefits of NCC. Many of the students, particularly those appearing for the University examinations rushed to join the NCC. Our strength in NCC Infantry was almost complete in the third term.

It was really a spectacular show when the thousand strong College NCC cadet participated in the college Republic day parade when Rev. Fr. Principal took the salute. The parade was commanded by the senior under officer — cadet, Viswanatha Reddy, of III B. Sc. G. Hussain Reddy, the company Sergeant major (Cadet) was selected for the Republic day contingent, but he could not participate in the programme as it was cancelled due to the national emergency.

The annual training camp and combined Cadre and Social Service camp were also cancelled this year. Lt. V.S. Prakasa Rao and Lt M. D. A. Ananda Rao attended the refresher course during this year, the former at Coimbatore in last summer, the latter at N C C officers' training

School, Kamptee in November - December, 1962. The certificate examinations for 'B' and 'C' were conducted in the College parade ground; 48 cadets for 'B' and 7 cadets for 'C' appeared. We expect about 80% of passes. This year our cadets were given Rifle shooting practice at the police grounds.

Capt. (Major) V. S. Chandra Sekhar was posted as a O. C. of 7th Andhra Bn. in early May. But we are very sorry that recently he has been posted out of this Bn. to the rifle Unit. We do, however, hope to have the benefit of his advice, as he stays in Vijayawada itself.

I offer my congratulations to Lt. V. S. Prakasa Rao, the senior most NCC officer on his selection as an Administrative officer. He is likely to be posted soon to shoulder wide and varied responsibilities eleswere. I wish him every success in his new task.

The officers and the cadets of this unit have contributed Rs. 83/- towards the National Defence fund.

Lt. M. D. A. ANANDA RAO.

## N. C. C. AIR WING - ANNUAL REPORT

THE senior division N. C. C. Air Wing stepped into the fourth year with the recruitment of the cadets in July 1962. At the beginning of this year there was not much response from the students and the strength did not exceed 115 though the authorised strength is 150. In January 1963 the authorised strength was realised as the students realised the nature of the National Emergency and flocked to join the N. C. C.

Thirteen cadets attended the Social Service camp at Amaravati last Summer. Our cadets worked very hard to earn the first prize for the best linedressing. Cdt. U. O. T. Madhusudana Rao was sent to the All India Summer camp at 'Dakshai'. He kept up the tradition of the unit by getting a prize for the best guard-commander. P. O. B. Subba Reddy went for the refresher course at the Air force station, Hakimpet, for six weeks in May-June, 1962.

The annual training camp for this year was proposed to be held at Hyderabad in December 1962 but was cancelled due to the National Emergency. Sqdn. Lder. S. K. Raman O. C. of the Unit was called to the war front in October 1962. Though he was there only for a couple of months his service to the country was really appreciated. P. O. B. Subba Reddy Officiated the Unit in his absence.

Firing practice and shooting competitions were held at Kondapalli in the first week of December 1962. Cdt. U. O. A. Bhavani Prasad stood first in shooting. The Aeromodel display and the demonstration of continuity drill given by our cadets both on the Republic and College days, were most appreciated. Cdt.



44 (A) N. C. C.
Rifles
Andhra Loyola
College



21 (A) Air
Squadron

N. C. C. Infantry—
7th Andhra Bn.,
'A' Coy.

Cadets for 'B'
Certificate
Examination.





35 (A) Rifle Coy.—
N. C. C.



College Cricket Team 1962 – '63

College Foot-ball Team 1962 – '63





College Hockey Team, 1962 – '63

College Basket Ball Team, 1962 – '63



W. O. Jaya Rao cadet of last year and Cdt. Sgt. A. Poornachandra Rao III B. Sc. were selected for commissioned ranks in the Indian Air Force. Mr. K. Gopal Rao, lecturer in Physics has been selected to under go pre-commission training.

'B' & 'C' Certificate examinations were conducted on 5th and 6th of March 1963. Seven cadets for 'C' and twenty seven for 'B' appeared. They did well and we expect a high percentage of passes.

• The most interesting and glamorous part of the training is gliding. Unfortunately it has not yet been started here as there is no shelter for the gliders. The state Government has sanctioned sufficient funds for hangars to be erected soon at the Gannavaram Aerodrome. I hope and wish the unit will soon become a fullfledged one.

Plt. Offr. B. SUBBA REDDY

## DEPARTMENT OF PHYSICAL EDUCATION

THE Physical Education classes started early in July for P. U. C. and I U. C. students. An attempt was made to create more interest in Basket-ball by organising coaching classes for I U. C. students. Many of the boys who are shy of games have taken to the game of Basket-ball. It is proposed to conduct coaching classes in various games instead of P. T. Classes from next year.

As the Inter-Collegiate tournaments were cancelled owing to the National Emergency, much of the enthusiasm of the players disappeared. However, to keep up the interest of the students in games, a series of friendly matches were arranged in Cricket, Hockey, Foot-ball, Volley-ball and Basket-ball. The Cricket team established a record by staying unbeaten throughout the ten matches that were played during the season, till they met a much more experienced team late in February. Our Cricket team was lucky in winning the toss in all the matches.

The Hockey team under the guidance of Rev. Fr. Francis attained a good standard and their performance in the various friendly matches was highly promising. Eight of our players participated in the State championship held at Kurnool, on behalf of the Krishna District and did quite well. As the tournaments came very late and the dates clashed with the Hostel day, many of our good players could not go.

G. Ramakrishna who represented the Andhra University Cricket team last year was selected to represent the State this year in the Ranji Trophy tournaments. We wish him a bright career as a Cricketeer in the future. D. N. Kamath was selected as a stand bye for the Andhra University Table Tennis team.

Early in August, the captains were nominated and C. Viswanadha Reddy was elected as the General Captain and the following is the list of Captains and Vice-Captains,

| | | Captain | Vice-Captain |
|---|---|---|---|
| 1. | Cricket | G. Ramakrishna | C. Umamaheswar |
| 2. | Hockey | V. Purushotham | G. Ramakrishna Babu |
| 3. | Foot-ball | C. Viswanadha Reddy | G. Andreyya |
| 4. | Basket-ball | D. Balarama Raju | K. Rayappareddy |
| 5. | Volley-ball | A. Venkatanarayana | Subba Rao |
| 6. | Badminton | P. Rama Rao | K. V. Prasad |
| 7. | Kho-Kho | M. L. K. V. Prasad | |
| 8. | Tennis | Leela Prasad | V. Nani Rao |
| 9. | Table Tennis | D. N. Kamath | |
| 10. | Athletics | K. Kesava Reddy | M. Aruna Kumar |
| 11. | Gymnastics | Vijaya Saradhy | |
| 12. | Weight lifting | V. Rameshchandra Babu | |

The selections for the Andhra University Table tennis team were made early in the month of August. After three days of coaching in our College, the team left for Ceylon in high spirits. When they arrived in Peradeniya, they were very dissappointed to learn that the Inter-University tournaments were cancelled.

The Common Room for day Scholars was opened in the month of November. Two table tennis tables, five carrom boards and six chess sets are provided. So eager are they for a game that immediately after the bell a long queue forms every day at the door of the recreation hall. They are utilising these recreation facilities fully.

This year many students participated in the Intramural matches the results of which are as follows:

| | Game | No. of teams participated | Winners | Runners |
|---|---|---|---|---|
| 1. | Cricket | 4 | C. Umamaheswara & Team | P. D. K. Prasad & Team |
| 2. | Hockey | 6 | D. V. Krishna Rao & Team | G. R. K. Babu & Team |
| 3. | Foot-ball | 8 | Y. R. Lingeswara Rao & Team | B. C. Manohar & Team |
| 4. | Basket-ball | 10 | B. Prabhakar & Team | A. B. Reddy and Team |
| 5. | Badminton | 12 | V. Gopala Reddy & Team | V. Govinda Rao & Team |
| 6. | Volley-ball | 12 | A. V. Reddy & Team | A. V. Narayana & Team |
| 7. | Kho-Kho | 4 | M. Bharadwaj & Team | M. P. Rao & Team |
| 8. | Tug-of-war | 8 | R. N. Reddy & Team | K. Bharadwaj & Team |
| 9. | T. T. Singles | 29 | D. N. Kamat | P. S. Subramanyam |
| 10. | T. T. Doubles | 14 | D. N. Kamat & P. S. Subramanyam | |
| 11. | Ring Tennis (Singles) | 13 | B. C. Manohar | A. Rama Rao |

| | | | | |
|---|---|---|---|---|
| 12. | Ring Tennis (Doubles) | 18 | K. S. Prasad Reddy<br>B. V. Subramanyam | G. P. Andrew<br>A. Prabhakara Reddy |
| 13. | Weight Lifting | | V. Rameshchandra Babu | Prasad |
| 14. | Fancy Dress | | J. Sundara Rao | Y. V. Ramana Mohan |

The captains who were mainly responsible for conducting the intramural tournaments are to be congratulated.

Sports Day was presided over by the Honourable Sri P. V. G. Raju, Education Minister, Andra Pradesh. This year a large number of students came forward with enthusiasm and took part in the sports events. D. N. Krishna Rao won the Senior championship and M. V. Rama Rao won the Junior championship.

The following is the list of 1st and, 2nd place winners.

## SENIORS

| | Event | 1st Place | 2nd Place |
|---|---|---|---|
| 1. | 100 Mts. Race | D. V. Krishna Rao | K. B. Sankara Rao |
| 2. | 200 Mts. Race | D. V. Krishna Rao | M. R. Koteswara Rao |
| 3. | 400 Mts. Race | D. V. Krishna Rao | M. R. Koteswara Rao |
| 4. | 800 Mts. Race | D. V. Krishna Rao | L. Sukhadev |
| 5. | 1500 Mts. Race | D. V. Krishna Rao | M. R. Koteswara Rao |
| 6. | 5000 Mts. Race | D. V. Krishna Rao | M. R. Koteswara Rao |
| 7. | 110 Mts. Hurdles | B. C. Manohar | K Kesava Reddy |
| 8. | 400 Mts. Hurdles | K. Bhavani Prasad | D. V. Krishna Rao |
| 9. | Long Jump | D. V. Krishna Rao | K. Bhavani Sankara Rao |
| 10. | High Jump | K. Bhavani Sankara Rao | B. Ravindra |
| 11. | Polevault | B. C. Manohar | G. S. Raju |
| 12. | Hop Step & Jump | K. Kesava Reddy | K. Bhavani Sankara Rao |
| 13. | Shot Put | M. Arunakumar | V. Ramesh Chandra Babu |
| 14. | Hammer | M. Arunakumar | A. Sagar |
| 15. | Discuss | D. Bala Rama Raju | B. C. Manohar |
| 16. | Javelin | B. C. Manohar | K. V. Subba Rao |
| 17. | 4 X 100 Mts. Relay | P. K. Singh & Team | K. V. Subba Rao & Team |
| 18. | 4 X 400 Mts. ,, | K. Rayappa Reddy & Team | K. Kesava Reddy & Team |
| 19. | 4 X 100 Mts. ,, | Swatantra Club, Patamata | Andhra Loyola College A-Team |

Senior Champion : D. V. KRISHNA RAO.

## JUNIORS

| | | | |
|---|---|---|---|
| 1. | 100 Mts Race | M. V. Rama Rao | D. Janardhana Rao |
| 2. | 200 Mts Race | M. V. Rama Rao | D. Janardhana Rao |
| 3. | 400 Mts Race | M. V. Rama Rao | Ch. V. Hanumantha Rao |
| 4. | 110 Mts Hurdles | M. V. Rama Rao | Ch. V. Hanumantha Rao |
| 5. | Long Jump | P. T. Vijayakumar | Y. R. Krishna Reddy |
| 6. | High Jump | A. Arunakumar | Ch. V. Hanumantha Rao |
| 7. | Polevault | M. L. K. V. Prasad | K. Prasada Rao |

| | | | |
|---|---|---|---|
| 8. | Shot put | D. Janardhana Rao | M. V. Rama Rao |
| 9. | 4 X 100 Mts. Relay | M. V. Rama Rao & Team | Ch. V. Hanumantha Rao & Team |

Junior Champion : M. V. RAMA RAO.

## SUB-JUNIORS

| | | | |
|---|---|---|---|
| 1. | 100 Mts. Race | Y. Bose | K. Ramakrishna |
| 2. | 200 Mts. Race | Y. Bose | K. Ramakrishna |
| 3. | Long Jump | D. Ramakrishna Reddy | Y. Bose |
| 4. | Sack Race | K. Seshaiah | J. Krishna Rao |
| 5 | Three-Legged Race | K. Seshaiah & C. V Prasad | R. Nageswara Rao & partner |

## COMMON ITEMS

| | | | |
|---|---|---|---|
| 1. | Sack fight | K. Kesava Reddy | A. Venkata Reddy |
| 2. | Musical Chairs | K. Kesava Reddy | K. V. Prasada Rao |
| 3. | Obstacle Race | A. Venkata Reddy | S. A. Jabbar |
| 4. | Fancy Dress | J. Sundara Rao | Rama Mohan |

## STAFF GAMES

| | | | |
|---|---|---|---|
| 1. | Tug-of-War | Chemistry Dept. | Mathematics Dept. |
| 2. | Badminton | Arts | Physics Dept. |
| 3. | Volley ball | Physics Dept. | Chemistry Dept. |
| 4. | Chess | A. Sita Rama Rao | D. Satyanarayana Murthy |
| 5. | 100 Mts. Race | P. Rayanna | G Bullaiah |
| 6 | Slow Cycling | K. V. Ramana | V. Nageswara Rao |

## COMMON ITEMS

| | | | |
|---|---|---|---|
| 1. | Musical Chairs (Guests) | Dr. T Satyanarayana | Sri S. Ramachandra Rao |
| 2. | 100 Mts. Race (Old boys) | A. Krishna Murthy | K. V. Ramana |
| 3. | 100 Mts. Race (College Attenders) | P. David | B. Joji |
| 4. | 100 Mts. Race (Hostel Attenders) | M. Thomas | N. C. Francis |
| 5. | 100 Mts. Race (Building workers) | M. Rama Rao | M. Subba Rao |

Owing to the National emergency it was decided by the Captains and Vice-Captains to do without prizes this year and donate that money to the National Defence fund. They were awarded the more useful certificates of proficiency.

At the last Meeting of the captains and Vice-Captains, our Principal promised that he would try to provide a separate Cricket field by next year, now that the College has acquired the land for the purpose.

V. SURYAPRAKASA RAO,
M. A., D. P. Ed.

## TELUGU & HINDI SECTION


| | |
|---|---|
| ఫ్రాన్సిస్ కర్ణం దేవయ్యస్వామి | 1 |
| బాపూజీ | 4 |
| మహర్షి "మల్లంపల్లి" | 5 |
| వృద్ధుడు | 11 |
| "అంతా మనమంచికే" | 12 |
| నాడు - నేడు | 18 |
| నాగార్జున సాగరు - మా విజ్ఞానయాత్ర | 20 |
| వివేకానందుడు - జీవిత విశేషములు | 26 |

| | |
|---|---|
| प्रकृति माता | 1 |
| वीर बालक | 2 |
| हिमालय हमारा हैं | 3 |
| भिक्षुक | 4 |
| "भारत के नव युवको !" | 5 |
| वसंत | 6 |
| हमारा देश | 6 |
| कर्तव्य | 7 |

# Highlights of Fr. Deviah's Rectorship

## 1954 - 58



Speaking at the Laying of the Foundation stone of College & Hostel
Sri C. M. Trivedi, Governor presided - December, 9, 1953



Fr. Deviah with the Chief Minister Sri Sanjiva Reddy and Finance Minister Sri B. Gopala Reddy & well wishers. (1958)



With Education Minister Sri S. B. P. Pattabhi Rao during one of his many visits to the Co



Fr. Deviah addressing the gathering of guests and friends, on Dec. 9, 1953



Deshmukh, Chairman, U. G. C. visited the College Dec. 24, 1957



Sri Bhimsen Sachar, Governor of Andhra, addressing students, Jan. 6, 1958

# ఫ్రాన్సిస్ కర్ణం దేవయ్యస్వామి

కావూరి పూర్ణచంద్రరావు,
B. A., B. O. L.,

"మనయేవ మనుష్యాణాం । కారణం బంధమోక్షయోః
బంధాయ విషయాసక్తం । ముక్త్యై నిర్విషయంస్మృతం ॥"

ఒక్కొక్కరి యూహలు ఊర్ధ్వముఖముగ ప్రసరించి స్వర్గానికి నిచ్చెనలై తమ్ముద్ధరింపఁజేయుటయేగాక సోదరమానవులను తరింపజేసి లోకవిఖ్యాతములై పునీతము లవుతవి. అట్టి మానవులు ఏ శంకర భగవత్పాదులుఁగనో, ఏబుద్ధ భగవానునిగనో ఏ యేసుక్రీస్తుగనో, ఏ మహాత్మగాంధిగనో ఏ ప్రకృతశాస్త్ర విజ్ఞాన పరిణాహ మేధావిలసిత మూర్తులుగనో పరిణతిచెందెదరు. మరికొందరి యూహలు అధోముఖగాములై ప్రసరించి పాతాళ లోకమునకు పాదులు త్రవ్వి తమ్ము నశింపజేయుటయేగాక సోదరమానవులనుకూడ కూలద్రోసి అపవిత్రములవుతవి. అట్టి మానవులు ఏ రావణాసురునిగనో ఏ కీచకాధమునిగనో, మరి యే యితర క్రూరభయంకర రాక్షస స్వభావునిగనో మార్పు చెందెదరు. ఇంకొందరి యూహలు ఊర్ధ్వాధోముఖములగాక ప్రసార విశేషతా గుణశక్తియే లేక కుక్షింభరిత్వ మాత్రస్ఫోరకములై కీర్తి ప్రతిష్ఠలులేక నశింపజేయును. అట్టివారే ఊహాకందని సృష్ట్యాదినుండి నేటివరకు సంభవించి, జీవించిన మానవ సామాన్యులందరును. వీరిని గురించి యెవరును దలపరు. మానవులు మహోన్నతదశకు పోవుటకుగాని మహాధమస్థితికి దిగజారుటకుగాని వారి మనస్సే కారణమగుచున్నది. ఎవ్వరు స్వార్థరహితులై లోకశ్రేయస్సునకై నడుముకట్టి పరిశ్రమింతురో వారి జీవితములే గణనీయములైనవి. అట్టివారిని గురించి యెవరైనను జెప్పికొందురు. ఇట్టి ఉత్తమస్థాయికి సంబంధించిన మనోవికాసముగల దేవయ్యగారి జీవితచరిత్రను అతి కుప్తముగ సంగ్రహించుటయే యీ నా ప్రయత్నము.

వీరు 1905 వ సంవత్సరము అక్టోబరు 8 వ తేదీన గుంటూరు మండలమునందలి రావిపాడులో జన్మించిరి. వీరి పితామహా మాతా మహస్థానములు వంశపారంపర్యముగ వచ్చు సిరిసంపదలతో

తులతూగు కుటుంబములు. రాజంపేట సంస్థాపకులైన కొండూరు రాజులక్రింద పటిష్ఠములైన కొన్ని గ్రామములపై అధికారము గల్గిన పురాతన కుటుంబీకులు వీరి తండ్రి వైపు వారు. పన్నేరునదికి దక్షిణభాగమున ఒకప్పుడు ప్రసిద్ధికెక్కిన గండికోట కమ్మవారు వీరి తల్లివైపు వారు. కడపరాజులక్రింద నీ కుటుంబీకులు విశ్వాసపాత్రులైన నాయకులుగా పనిచేసిరి ఆ రెండువంశములవారి పూర్వపుణ్యాముల పంటగ దేవయ్యగారు జన్మించిరి. పుట్టిన మరునాడే క్రైస్తవమత స్వీకారముజరిగనది. దినదిన ప్రవర్ధమానమగుచున్న దేవయ్యగారికిని, వారి ప్రజ్ఞా విశేషములకును, బళ్లారిలోని హయ్యరు ప్రాథమిక "కథోలిక" పాఠశాలయు, మద్రాసు గాబ్రియేల్సు హైస్కూలును, తిరుచునాపల్లి సెంటు జోసెప్సు కళాశాల మొదలైన విద్యాలయములు చేయూతనిచ్చినవి. మతసంబంధమైన శిక్షణ పూర్తి చేసికొని 1941 వ సంవత్సరములో వీరు తిరుచునాపల్లిలోని సెంటుజోసెప్సు హైస్కూలునకు ప్రధానోపాధ్యాయులుగ నియమితులైనారు. 1944 నుండి 1952 వరకు దిండిగల్ సెంటు మేరీస్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులుగాను పాఠశాల రెక్టరుగను పనిచేసిరి. 1952-54 సంవత్సరములమధ్య మద్రాసు లొయోలా కళాశాలకు మినిష్టర్‌గా పనిచేసిరి. 1954 నుండి షుమారు 5 సంవత్సరములు ఆంధ్రా లొయోలా కళాశాలా సంస్థాపకులయి అద్భుత భవనములు నిర్మించి, అత్యధికగౌరవ ప్రతిష్ఠలు సేకూర్చి సాటి కళాశాలలలో దానిని మహోన్నతస్థానమున నిలుపగల్గిరి. వీరే యే సమయములందేయే విధులను కొనసాగించుచున్న తత్కార్య నిర్వాహణమున విశేషఖ్యాతి నార్జించిరి. 3-9-1958 న దిండిగల్‌కు బదిలీయై వెడలవలసివచ్చినది. కాని యిచ్చట ఉపాధ్యాయ మిత్రబృందములకు వారిని పంపించుట అతికష్టమనిపించినది. అయినను వారి వీడ్కోలు తప్పనిసరియై ఇచ్చుటివారి నెల్లరను విచారసాగరములో ముంచినది. ఈ సందర్భములో శ్రీ నాగళ్ళ గురుప్రసాదరావుగారు నేను కలిసి సమర్పించిన గీతాంజలిలోని ఒకటి రెండు పద్యములు తెలియజేయుట ఉచిత మనుకొందును.

"శ్రీ లౌన్నత్యముఁజాటు దేవయమహర్షీ!
యీ లొయోలా కళా
శాలన్ జూచుచు యావదాంధ్రభువి హర్షంబంది, గర్వించియు
ద్వేలోత్సాహముతోఁ ద్వదీయగళవీధిన్ ముంచియెత్తంగఁ బూ
మాలల్ దాలిచి యేగుదెంచినది సన్మానంబుఁ గైకోఁగదే!

అనితర లభ్యమై, లలితమై, సుకుమార గుణప్రపూర్ణమై
తనరు నెడందవిూది; సముదాత్త కళానిలయ ప్రతిష్ఠతో,
గనులకు విందుగా నవవికాసముమైఁ దెలుగుంబొలమ్ము వెల్గినది; భవత్ప్రయత్నము ఫలించి కవిస్తుతి కర్హమయ్యెడిన్

ఈ విద్యాలయ రత్నమున్నదలి మీరే చోట్కిపోవమా
భావంబొప్పదు; కాని తప్పదు, ఋషీ! వాణీ విపంచీసుధా
రావంబాంధ్ర పవిత్ర సౌధముల నుగ్రస్ఫూర్తి మార్మ్రోగ, వి
ద్యావైదుష్యము నేల నాల్గు చెఱగుల్ వ్యాపింప దీవింపవే!

స్వార్థరహితులై మానవసేవయే మాధవసేవగా నెంచి నిష్కామసేవ యొనరింపగల మానవులు దేదీప్యమానమగు జ్యోతిర్మూర్తులై అంధకారమున నభోఽంగణమును ప్రకాశితము జేయు నక్షత్రములవలె మానవ చరిత్రాకాశమున వెల్గొందెదరు. దేవయ్యగారు నిరాడంబర జీవులు. బహు

సూక్ష్మబుద్ధులు. నిగర్వి. మితభాషులు. సాధ్యమైనంత తక్కువ మాటలాడి సాధ్యమైనంత ఎక్కువ పనులను జేయగలదిట్ట. సిరిసంపదలతో వర్ధిల్లు కుటుంబములో జన్మించినను, వాని నొల్లక మానవసేవకై సన్యసించిన మహావ్యక్తి. నిరంతరము శాంతరసముట్టిపడు ముఖారవిందము గలవాడు. ఆ పెదవులం దెల్లప్పుడు చిఱునవ్వు తాండవించుచుండెడిది. వారి యాకృతి మునీశ్వరుని దలపించుచుండెడిది. వారికున్న పరిధిలో నకలంక ప్రజాసేవ చేసినారు. ప్రార్థనాసమయమునదక్క మిలిగిన సమయములం దెవ్వరు వెళ్ళినను మిక్కిలి ఓర్పుతో మాట్లాడి, గౌరవాదరములతో తృప్తినొందించెడివారు. అతిసౌమ్యులు. వారిహృదయము ధీరగంభీరము. నవనీతమువలె మిక్కిలి మెత్తనయును. పరాపకారముచేయుట కిష్టపడని మనస్సువారిది. సాధ్యమైనంతవఱకు ఉపకారము చేయుటకే ఉత్సాహపడెడిది వారిహృదయము. ఇతరులను గురించి వారి హృదయములో నేముండెడిదో వారి ముఖమున తొణికిసలాడు సహజమైన నునుసిగ్గు తెరలచాటు తెలియనీయదుగాని వారిని గురించి మాత్ర మితరులహృదయములందు "వీరొక ఆదర్శ పురుషు"లన్న భావము వేళ్ళూదన్ని నిలిచియుండెడిది. నిత్యవిధులం దేమాత్రము నశ్రద్ధచూపని ఘనులువారు. వారియేకైకలక్ష్యము భగవత్సేవయే! దానికి సాధనము వారికందుబాటులోగల మానవసేవయే ! ఏతత్కృషికి వారి జీవితము నంకితము జేసి సఫలీకృతులైన ధన్యులు వీరు. ఏ ముహూర్తమున, ఏ పుణ్యమూర్తులు వారికి దేవాభిధానమిడిరో గాని అది అవయవ విశిష్టమైన వారి శరీరమునకే గాక వారి జీవితచరిత్ర యందంతయును సార్థకత గాంచినది. దేవయ్యగారు దేవత్వమునకై కృషిచేసి తుదకిప్పుడు దేవునిలో నైక్యమైనారు.



# బాపూజీ

తెల్లవారల పాలన జెల్లుచుండ
పారతంత్ర్యంబు పోద్రోలి, భరతభూమి
జననమందితి; కారణ జన్మమెత్తి
పుత్తలీబాయిగర్భాన; పుణ్యమూర్తి !

రవి యస్తమింపని రాజ్యాధినాధుల
            సాగనంపిన రాట్నచక్రధారి;
భారతీయులదాస్య బంధాలు తెగగొట్ట
            జననమందిన యహింసా వ్రతుండు
రక్తపాతము లేక రాజ్యాలు లోగొను
            సరణి జూపిన యట్టి శాంతిదూత
సత్య మహింసయు, సర్వభూతప్రేమ
            దేశాన చాటిన దేశికుండు.
స్వపర భేదము లేని యజాతశత్రు
డమృతహృదయుడు గాంధీ మహాత్మ డరయ
భరత జనయిత్రి గారాబుపట్టి, సర్వ
రాజ్యముల వానిబోధ శ్రీరామరక్ష ॥

నలువదికోట్ల భారత జనంబుల, భాగ్యవిధాయ కుండవై
వెలసితి; వీవు దేశముల పేరుగడించితి కర్మయోగివై
కలము బలంబునంకరడు కట్టిన రాజ్యమదాంధుల న్మనో
బలమున పారద్రోలితివి బాపుజి నీ కెనయెవ్వరీ యిలన్ ॥


కాకర్ల సత్యనారాయణ

**P. U. C.**

# మహర్షి "మల్లంపల్లి"

నాగళ్ల గురుప్రసాదరావు, యం. ఏ.

"బ్రతికినన్నాళ్లు దుర్భరాపదలఁ గడిపి
చచ్చినంతనె యాత్మకు శాంతిపల్కి-
వీరపూజలు గావించు వెఱ్ఱితనము
తెలుగు దద్దమ్మకే సమృద్ధిగ లభించె"

(పఱిగపంట)

1891 వ సంవత్సరములో "మినుమించిలిపాడు" అను కుగ్రామములో జన్మించిన మల్లంపల్లి సోమశేఖర శర్మగారు 1963 వ సంవత్సరము జనవరి 7 వ తేదీనాడు శివైక్యమందిరి. తెలుగు మాగాణ మొక ప్రజ్ఞామూర్తిని, ప్రథమశ్రేణికి చెందిన చరిత్ర పరిశోధకుని, ఉత్తమరచయితను, అనుత్తముని కోల్పోయినది. ప్రసన్నమయి, గంభీరమయిన ముఖము, యుగయుగాల తెలుగు వెలుగును విరజిమ్ముకనులు, తెలుగువారి రోసము పిసాళించు సొబగు గుబరు మీసములు, నెఱులు తిరిగిన కురులు, నిండైన శరీరము కల వారి భౌతిక రూపమింక మనకు కన్పడదు. పరాభి భవదోష దూషితములు కాని వారి వాక్కులింక మనకు వినపడవు ఒక మహర్షియే నిర్యాణము చెందెను.

అఖిలభారతదేశ చరిత్రకారులలో మొదటి బంతి మొగదల నున్న సోమశేఖరశర్మగారు స్కూల్ ఫైనల్ కూడ చదువలేదన్నచో ఆశ్చర్యము కలుగకమానదు. అవి వారు నాల్గవఫారము చదువు చున్న రోజులు. ఆంగ్ల విద్యాపఠన ముజ్జగింపుడని ప్రబోధించు నాయకులవాణి శర్మగారి గుండె మూలలలో మార్మ్రోగినది. వారిలో పెల్లుబికిన దేశభక్తివల్ల నాల్గవఫారమునందే రూపొందు "రిజిష్టరు" భస్మ సాత్కృతమయినది. దానిని దహనము చేసినగాని వారికి నిద్రపట్టలేదట. శర్మగారి కా "రిజిష్టరు"లేని లోటే నాడు కన్పింపలేదు. ఉన్నతపాఠశాలలలో, కళాశాలలలో వారు పఠింపకపోయిననేమి? విశ్వకళా పరిషత్తులను మించిన యిరువురు శేముషీసంపన్నుల సాంగత్యము శర్మగారిని దిద్ది తీర్చినది. ఆ యిరువురిలో ఒకరు చరిత్ర చతురాననులు చిలుకూరి వీరభద్రరావు గారు. రెండవవారు కొమఱ్ఱాజు లక్ష్మణరావుగారు. వీరభద్రరావుగారు చెల్లాచెదరయిన యాంధ్ర చరిత్రకు సమకాలీన సాక్ష్యాధారములతో నొక స్వరూపము సమకూర్చిరి. వారు సోమశేఖరశర్మ

గారిలో చరిత్ర పరిశోధనముపట్ల జిజ్ఞాసజనింప జేసిరి. లక్ష్మణరావుగారు ఆంధ్రదేశమునకు విజ్ఞాన భిక్ష పెట్టిన వారు. వారి తేజస్సే శర్మగారి భవిష్య జీవితమునకు రూపురేఖలు ప్రసాదించినది. లక్ష్మణ రావుగారి సహకార సానుభూతులను మించిన స్వయంకృషిబలము వలన శర్మగారు మహాచరిత్ర పరిశోధకులయిరి. వారి కతి ప్రియమయినట్టిది శాసన పరిష్కారవిద్య. ఆవిద్య వారిని తనంత తా వలచివచ్చినది.

కాశీనాథుని నాగేశ్వరరావుగారి పోషణములో లక్ష్మణరావుగారు సంపాదకులుగా "ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము" రెండుసంపుటములు ప్రకటిత మయినవి. అనేక కారణాంతరములవలన తరువాత ఆ మహాకార్య మాగిపోయినది. విజ్ఞాన సర్వస్వ ప్రకటనకాలమున సోమశేఖర శర్మగారు లక్ష్మణ రావుగారికి సహాయులుగానుండిరి. వారు 'భారతి' సంపాదక శాఖలో ముఖ్యులుగా పనిచేసిరి. పిదప కట్టమంచి రామలింగారెడ్డిగా రుపాధ్యక్షులుగా నున్న ఆంధ్ర విశ్వవిద్యాలయమందు చేరిరి. విశ్వ విద్యాలయమందున్నపుడే సోమశేఖర శర్మగారు "హిష్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్" "ఎ ఫర్గాటెన్ ఛాప్టర్ ఆఫ్ ది ఆంధ్ర హిష్టరీ" అను ఆంగ్ల గ్రంథములు రచించిరి. తరువాత సంయుక్త మద్రాసురాష్ట్ర విద్యాశాఖామంత్రి నెలకొల్పిన "తెలుగు భాషాసమితి" కార్యనిర్వాహకవర్గము నందు ముఖ్యులైరి. ఈసమితి పక్షమున సోమశేఖర శర్మగారు "తెలుగు సంస్కృతి" సంపుటమును ప్రకటించిరి. తదనంతరము డాక్టరు వి. యస్. కృష్ణగారి కోర్కె ననుసరించి సోమశేఖరశర్మగారు మరల ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంగణమున కాలుమోపిరి. "ఎపిగ్రఫీ అండ్ న్యూమిస్ మాటిక్స్" (ప్రాచీన శాసనములను, నాణెములను, పఠించు పోకడలు మప్పుశాఖ) శాఖలో ప్రధానా చార్యులైరి. పరీక్షలయందు తీర్పులుగాని శర్మగారు ప్రధానాచార్యులుగా పరమపదించిరి.

సోమశేఖరశర్మగారి జీవనములో ప్రముఖ మయిన ఘట్టము వారి నెల్లూరు మండల పర్యట నము. ఈపర్యటనముచేయ ప్రోత్సహించిన వారు విశ్వదాత కాశీనాథుని నాగేశ్వరరావుగారు. శర్మగారీ సంచారసమయమున ఎన్నో కష్టనష్టము లకు గురియైరి. ఒకసారి ప్రాణాపాయము కూడ సంభవించెను. ఒకచోట ఒకానొక శాసనమును సంపాదించుటకై వేంకటగిరి సంస్థానాధిపతుల "దివాను" వలె నటించిరి. తిండికి కూడ తిప్పలు పడవలసివచ్చెను. అయినప్పటికి సోమశేఖర శర్మగారు వెనుకంజవేయలేదు. ఈ పర్యటనము నందే వారు పాజ్ఞన్నయ యుగమునకు ముడివడిన శాసనములు సేకరించిరి. ఆంధ్రసాహితీ ప్రపంచము ఆశ్చర్యము పొందినది. నన్నయకుముందు ఆంధ్ర సాహిత్యము వర్ధిల్లినదను అభిప్రాయము బలపడి నది. శర్మగారి జీవితము పవిత్రధర్మలక్ష్య ప్రబోధ కమగు కష్టగాథ. ఎన్నో యిక్కట్టులపాలైనప్ప టికి వారు చరిత్రపరిశోధనమును పరిత్యజింపలేదు. ఒక్కొక్క యాటంకము వాటిల్లినకొలది వారిలో పరిశోధనముపట్ల ప్రగాఢాభిమానము, అచంచల విశ్వాసము, తీవ్రాభినివేశము అధికమయ్యెను. ఏబదియేండ్లు నిర్విరామముగా కృషిచేసి చేసి సోమశేఖరశర్మగారు ప్రాచీనాంధ్ర చరిత్ర పరి శోధనమునకై ప్రాణధనములు బలిపెట్టిరి. ఈ విషయము ఆంధ్రదేశము ఆలస్యముగా గుర్తించి నది. శర్మగారు బ్రతుకులో అక్కఱకురాని కీర్తిని అధికముగా ఆర్జించిరి.

సోమశేఖరశర్మగారు సంస్కృతప్రాకృతాంధ్ర భాషావిశారదులు. విశ్వవిద్యాలయములలో పఠించి ఆంగ్లభాష నేర్వకపోయినప్పటికి వారు దానిలో తలస్పర్శియగు పాండితిని బడసిరి. ఆంగ్లభాషలో వారువ్రాసిన "హిష్టరీ ఆఫ్ ది రెడ్డి కింగ్‌డమ్స్" ఐదువందల పుటల యుద్గ్రంథము. "ఎ ఫర్గాటన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిష్టరీ" యను గ్రంథమును, లెక్కలేని వ్యాసములను వారాంగ్లభాషలో రచిం

చిరి. ఆంధ్రభాషలో "ఆంధ్రదేశచరిత్ర సంగ్రహము" చారిత్రకవ్యాసములు" అను రెండు గ్రంథములు రచించిరి. మొదటిది స్థూలముగా ఆంధ్రదేశచరిత్రను వివరించు ఆకాశవాణీ-ఉపన్యాసముల సంపుటము. రెండవది నానాడు రచించిన వ్యాసముల కూర్పు. తెలుగులో వారు వెలువరించిన వ్యాసములను అచ్చొత్తించినచో అవి దాదాపు ఇరువదియైదువేల పుటలగును. ఆ వ్యాసములు విషయమునుబట్టి బహువిధములు. ప్రాచీనాంధ్ర దేశాచార వ్యవహారములను తెలియజేయునవికొన్ని. శాసనస్థపరిభాషను, శబ్దోత్పత్తిని వ్యాఖ్యానము చేయునవికొన్ని. సంధియుగమునందలి దేశస్థితిగతులను వర్ణించునవి కొన్ని. ఇంతయేల ? ప్రాచీనాంధ్ర సంస్కృతికి సంబంధించిన సర్వాంగములకు వారి వ్యాసములు మణిదర్పణములు. ఒక వంక శర్మగారు ప్రాచీనసభ్యతా భాష్యములు రచించుచు మఱొకవంక ఆంధ్రులకు కర్తవ్యప్రబోధము చేయుచు, వ్యాసములు రచించిరి. అందుచే అవి యిర్వదియైదు శతాబ్దములపాటు తెలుగువారు పోయినపోకడలు, ఆడిన ఆటలు చూపును. సోమశేఖరశర్మగారు పరిష్కరించి ప్రకటించిన శాసనములు నలువదికి పైగా నున్నవి.

సోమశేఖర శర్మగారు మౌలిక (original) మయిన పరిశోధనము గావించిరి. ఇట్టి వారరిదిగా నుందురు. మనచరిత్రకారులలో పలువురు పరప్రత్యయనేయబుద్ధులు. ఇతరులు చెప్పినదానిని వల్లించి చరితార్థులగుదురు. శర్మగారట్టివారు కాదు. "ఎ ఫర్గాటన్ ఛాప్టర్ ఆఫ్ ఆంధ్ర హిస్టరీ" అనునది వారి స్వతంత్ర పరిశోధనమునకు విజయపతాక. ఇది పరిమాణమునుబట్టి చిన్నదయినను, గుణమును బట్టి గొప్పది. కాలగర్భమున మఱుగువడిన ముసునూరి ప్రోలయనాయకునకు, కాపయనాయకునకు ప్రాణము పోసినవారు శర్మగారు. హైందవధర్మ పునర్వికాసమునకు నాందిపాడినవారు విజయనగర సార్వభౌములని చరిత్రకారుల యభిప్రాయము. "విలస" శాసనమును ప్రకటించి శర్మగారాయభిప్రాయమును త్రోసిరాజనిరి. కాకతీయసామ్రాజ్యపతనానంతరము, రెడ్డిరాజ్యావతరణమునకు పూర్వము ఆంధ్రజాతి యేమిచేసినదో వారికృషివలననే తేటతెల్లమగుచున్నది. అశోకుని శిలాశాసనములు ఆంధ్రదేశమున కానరావని భారతీయచరిత్రకారులు బహుకాలము భావించిరి. శర్మగారి నిశితపరిశోధనాఫలముగా అశోకుని శిలాశాసన మొకటి దత్తమండలములో లభించినది. వారా శాసనమును సర్వసంపూర్ణముగా పరిష్కరించి "ఎపిగ్రాఫికా ఇండికా"లో ప్రకటించిరి. దీనిని చూచి భారతీయ విద్వాంసులేకాక పాశ్చాత్య విద్వాంసులు సైతము ఆశ్చర్య చకితులైరి. ముగ్ధులైరి. ప్రశంసలు కురియించిరి. శర్మగారి మౌలిక పరిశోధనము (original research)న కింతకంటె వేఱే తార్కాణమేమికావలయును? 'రణము కుడుపుట-బొమ్మవెట్టుట" "మన ప్రాచీనవర్తక సంఘములు వజ్రబైషిక' మున్నగువ్యాసములు శర్మగారి యనన్య సామాన్య ప్రతిభకు నిదర్శనములయిన నికషోపలములు. ఖరోష్ఠి, బ్రాహ్మి లిపులను వారు చదువునట్లుగా చదువువారిని అఖిలభారత దేశమునందే వ్రేళ్ళపై లెక్కింపవచ్చును. ఎవరో యనినట్లు శర్మగారు ప్రాచీనశాసనములను ప్రణయలేఖలవలె పఠింతురు.

సోమశేఖర శర్మగారు ఎంతటి చరిత్ర పరిశోధకుడో అంతటి మహారచయిత, వారివలె భావుకత, రమణీయోహ వైభవము, కారయిత్రీ శక్తికలవారు తెలుగునాట తక్కువ. చరిత్ర పేలపిండి వంటిది. అట్టివానిని శర్మగారు అమృతభాండముగా అందిచ్చిరి. వారి కవితాశక్తి అపారము. అదికండలు కదిలియాడ జేయునది. చరిత్రగత విషయములను వారు వ్యాసములందే కాక కథలు, నాటికలు, ఆకాశవాణీ నాటికలు మున్నగు సాహిత్యప్రక్రియలందు రసవంతముగా చిత్రించిరి. నాటికలలో "నాగరాజు" విమర్శక ప్రశంసలను విరివిగా

పొందినది. "మంగయ గురవరాజు" "విజయతోరణము" వంటి యాకాశవాణీ నాటికలు శ్రోతలను మైమఱపించినవి. వారి వ్యాసములలో కొన్ని సత్యమును సాధారణముగా ప్రకటించును. మఱి కొన్ని కేవలచరిత్రనే కావ్యశిల్పఫక్కితో ప్రకటించును. ఈ ద్వితీయశ్రేణికి చెందిన "ప్రశాంత పరిణామము" "విజయనగర సామ్రాజ్య సంస్థాపనము" ప్రశస్తములు ఒక్కొక్క చోట వారి వచనరచనము గుండె నెత్తుటితో వ్రాయబడినదా యనునట్లుండును. ప్రకరణోచితమగు శిల్పావిష్కరణము శర్మగారి సొమ్ము. ప్రాచీనాంధ్రచరిత్రను గూర్చి ప్రసంగించునపుడు వారు వీరావేశ తన్మయులగుదురు. ఆవీరావేశమే వారి వ్యాసములలో సాక్షాత్కరించును. "విజయనగర సామ్రాజ్య సంస్థాపనము" నందలి యీ ఘట్టము పరీక్షింపుడు.

"పదమూడవ శతాబ్ది కడపటి దశకమునుండి దక్షిణాపథమంతయు అట్టుడికి నట్లుడికిపోయినది. బలిష్ఠములయిన రెండు సంస్కృతి సాగరములు రాచి రాపిడిన కాలమది. ఎదురు ముఖములయి పాఱు రెండు మతవాహినులు పరస్పరము ఢీకొన్న కాలమది. ఇస్లాము మతతేజము ఉత్తర హిందూస్థానము నంతను లోఁగొని తన చంద్రధ్వజము నచట సుస్థిరముగఁ బ్రతిష్ఠించి, దక్షిణాపథముపైఁ దనదృష్టి మరల్చినది. తొలిచూపు వేడికొపునకే దేవగిరి యాదవరాజ్యము తెక్కలు విదిర్చి ఎదిర్చి నిలువలేక చంద్రధ్వజమునకు మోఁకరిల్లినది. ఓరుగంటిమీఁది కటు తరువాతచూపు.

శ్రీమత్కాకతి ప్రతాపరుద్ర నృపతి పరిపాలనమున ఓరుగల్లు దుర్నిరీక్ష్యముగ వెలిఁగిపోవుచుండిన కాలమది. సామాన్య భూవరుఁడా ఆ ప్రతాపరుద్రధరాధినేత ? దక్షిణమున నున్న జంబుకేశ్వర తీర్థము దాఁక తెనుఁగుజోదులను నడిపించుకొని పోయి, అక్కడ "తిరువానైక్కావుడయారు" మహాదేవునికి విజయమంగళ నీరాజనము లిచ్చి మ్రొక్కులు చెల్లించినాఁడు. తిరుగేదీ నాఁటి తెనుఁగుబిడ్డల ధాటికి ? గోదావరి గంగనుండి బయలుదేరిన తెనుగు తేజి చౌకళింపునకు కావేరీ తీరము కడపటి హద్దయినది. నవలక్షధనుర్ధరుల సింగాణులీ విశాల విహారభూమికి పెట్టని కోట గోడలయి కాపయినవి. ప్రతాపరుద్ర క్షోణీశ్వరుని బాహు విక్రమమునకు పాండ్యబలము పంచబంగాళమయినది. చోళులు కూలిపోయినారు. స్వాతంత్ర్యపు బావుటాలెత్తిన కావలిమన్నీలు పిక్కబలము చూపినారు. ప్రతాపరుద్రుఁడంతటి వీరశిరోవతంసము." అశ్వప్లుతమును పుణికి పుచ్చుకొనిన వచన రచనమిది.

సోమశేఖరశర్మగారు చిత్తశుద్ధి, హృదయౌన్నత్యము సత్యపరాయణతకల చరిత్రకారులు. చరిత్రకారునకు వలయు సమచిత్తము, సమదర్శనము వారిలో పుష్కలముగా నున్నవి. ప్రాచీనచరిత్రను వ్యాఖ్యానించునపుడు కులాభిమానము, స్వదేశబహూకారము, విదేశనికారము, మతదురహంకారము మున్నగు విషమ విషతత్త్వములకు తావొసఁగని చరిత్రకారులు మనవారిలో చాల తక్కువ. భారతదేశచరిత్రయనగా యార్యావర్త చరిత్రమనియు, ఆర్యసంస్కృతి గాథయనియు నొకచారిత్రికగ్రంథ నిర్మాత పరిశోధనము. భారతదేశసంస్కృతిలో ద్రావిడజాతి సంస్కృతి యల్పభాగమని యాయన యుద్ఘాటనము. మౌర్యసామ్రాజ్యపతనమునకు బాటవేసినవాడు అశోకుడని యొక చరిత్రకారుని యభిప్రాయము. "బుద్ధుడు క్రొత్తగా చెప్పినదేమియులేదు. ఆయన సిద్ధాంతము లన్నియు ఉపనిషత్తులలో నున్నవి" యని ప్రాచ్యదేశములనుండి పాశ్చాత్య దేశములకు తరలి వెళ్ళిన వేదాంతప్రవక్తప్రవచనము. సకల నవీన ప్రకృతిశాస్త్రములు, సమస్త నవీనాయుధములు భారతీయులకు చిరపరిచితములేయని యొక విజ్ఞాని వ్యాఖ్యానము. 'జాతీయభావము (Nationalism) ప్రాచీన భారతీయులలో దట్టముగానున్నది. తీర్థయాత్రలు సేయవలెనని మన ధర్మశాస్త్ర గ్రంథము

లలో చెప్పబడినది. ఇట్లు చెప్పుటకు హేతువు దేశీయులలో జాతీయభావము పెంపొందించుటకే. దక్షిణాపథమువారు కాశీ గయా ప్రయాగలను దర్శించుచున్నారు. ఆర్యావర్తమువారు రామేశ్వరము చూచుచున్నారు. భారతీయులలో జాతీయ భావము, భారతదేశమఖండమను తలంపులేనిచో వారిట్లేల చేయుదురు''రని మఱొక చరిత్రకారుని ప్రబోధము. భారతీయ సంస్కృతి యనగా హైందవ సంస్కృతి యని వేఱొక చరిత్రకారుని తీర్పు. శాతవాహనుల కాలమునుండి తెలుగువారు “పైజమా'' ధరించుచున్నారని యింకొక చరిత్రకారుని ప్రకటనము. ఇట్టి భావములు సత్యదర్శనముతో కూడినట్టివిగావు. మఱి స్వాభిమాన ప్రేరితములు. పరకీయ నిరాసతపః ఫలములు. చరిత్రకారుఁడు సత్యము నారాధింపవలయును. అతని పని కత్తిమీదసాము. అతడు స్వాభిమాన దురహంకారములకు దాసుడయ్యెనా! దేశమునకు కీడు తారసిల్లును. సోమశేఖరశర్మగారు తాంత్రికదృష్టి లేనివారు. ప్రాచీనయుగచరిత్రలో నవీనయుగ చరిత్ర దర్శించుట వారు నేర్వని విద్య. వారు ప్రబలసాక్ష్యములున్నగాని సిద్ధాంతములు చేయరు. వారి వ్రాతకూతలలో అనుచితమయిన యూహాకవకాశము లేదు. “చరిత్రయన రాచఱికపువణయలు గాదు. సంస్కృతియన పక్షపాతము గాదు. అది యొక దేశము సర్వజీవన రంగములందు మానవాభ్యుదయ పరతంత్రమయి సాధించిన మహత్తు'' అని శర్మగారి యభిప్రాయము. అందుచేతనే వారు ముసునూరి వంశీయులగాథ, వీరవిజృంభణ మెంతగా పొగడుదురో, యంతగా తళ్ళికోట యుద్ధానంతరము హంపీ విజయనగరప్రజలను దిక్కుమాలిన వారిగాజేసి గాలికి వదలి, మహమ్మదీయుల కత్తికెరగావించి, రాణువతో పెనుగొండకు విజయంచేసిన తిరుమలరాయల పాఱుబోతు తనమును తెగడుదురు. తన కులముకంటె తన మతముకంటె, తనకున్న వైయక్తిక రాగద్వేషములకంటె సత్యసాక్షాత్కారము సర్వోత్తమము సర్వశ్రేయోదాయకమని శర్మగారి తలంపు. చరిత్రను చెప్పునపుడు శర్మగారు “తన” యను తత్త్వమునుండి విడివడిపోవుదురు. అందుచేతనే వారు మహర్షిగా మన్నింపబడుచున్నారు. “తననుండి విడివడి విశ్వమును దర్శింపలేని వ్యక్తి తన గుండె గూడులలోనున్న క్రుళ్ళును వెలికి గ్రక్కి తనను మైలపఱుచుకొనుటయేగాక సంఘమును సైతము కళ్మల భూయిష్టముగా జేయును. ఈ దృష్టితో చూచినచో శర్మగారు సత్యారాధకులకు సాహితీ ప్రపంచపౌరులకు ఆదర్శమూర్తులగుచున్నారు. ఆదర్శము నెన్నికొనుటకు వ్యక్తివ్యాస వాల్మీకులదగ్గఱకు, కాళిదాసునిదగ్గఱకు వెళ్లనక్కర లేదు. సమకాలీన మహర్షులను దర్శింపలేని వ్యక్తి ప్రాచీనకాల బ్రహ్మర్షులను దర్శించుట కల్ల. మొదట సర్వాహంకారముల కతీతుడై సత్యాదర్శనాసక్తి కలిగియుండ వలయును గదా!

ఇతర చరిత్రకారులనుండి శర్మగారిని వేఱుచేసిన తత్త్వములు రెండుమూడు గలవు. ఇతర చరిత్రకారులు శాతవాహన యుగమును గూర్చియో చాళుక్యయుగమును గూర్చియో, కాకతీయయుగమును గూర్చియో ప్రత్యేకముగా పరిశ్రమించిరి. కాని శర్మగారు శాతవాహనయుగమునుండి సంజీవరెడ్డి ప్రభుత్వముదాక సకలాంధ్ర దేశచరిత్రను అగస్త్య మహర్షి సముద్రము నాపోశనము పట్టినట్లు- కరతలామలకము చేసికొనిరి. ఇతర చరిత్రకారులు రాజకీయ చరిత్రకు భాష్యములు వ్రాయుదురు. శర్మగారాంధ్ర సంస్కృతికే వ్యాఖ్యానము చేయుదురు. ఇతరులలో కానరాని సమగ్రాంధ్రాభ్యుదయ ప్రగాఢవాంఛ వారిలో నెక్కువ. మూడుముక్కలుగా తునిగిపోయిన తెలుగు మాగాణమును చూచి, విజ్ఞాన సంపాదనమున అన్యరాష్ట్రీయులకంటె ఒకవాసి తగ్గిన తెలుగుజాతినిజూచి శర్మగారేవిధముగా ఆవేదన పొందిరో, ఏ విధముగా ఆరాటం పడిరో వారి వ్యాసములే తార్కాణముగా నున్నవి. ప్రాచీన

చరిత్రను పరిశీలించుచు వారు నవీనయుగచరిత్రను ఈసడింపలేదు. ఇట్టిగుణము నలవఱచుకొనుటవలననే శర్మగారు నవీనాంధ్రదేశ చరిత్రము నందొక ప్రముఖవ్యక్తి యగుచున్నారు. ఇంతేకాక వారు కీర్తికొఱకు ప్రాచీన చరిత్రాన్వేషణము చేయలేదు. చరిత్ర పరిశోధనమును ఆత్మదర్శనముగా సంభావించినవారు శర్మగారు. ఈ వ్యాసకర్త "ఆటోగ్రాఫ్" పుస్తకములో వారీవిధముగా వ్రాసిరి. "...అందుకు సత్యముమీద దృష్టిఉంచి కృషిచేయుడు. కీర్తికోసము మాత్రము కాదు".

సోమశేఖరశర్మగారు సహృదయతకు అనంత ఖనియైనవారు. వారు సర్వదుష్టభేదముల కతీతులు. కులమునుబట్టి, పదవినిబట్టి, వయస్సునుబట్టి వ్యక్తిని సమాదరించు "నాగరకత" వారికంటలేదు. ఎల్ల వారిని సమానస్కంధులనుగా సంభావించెడివారు. తన తోడివారిలోని మంచితనము జ్ఞానరేఖను మెచ్చుటగాని, పిన్నలలోని యే కొంచెము విజ్ఞాన తృష్ణనైన ప్రోదిచేసి ప్రోత్సహించి ప్రశంసించుట గాని యాత్మగౌరవమునకు, నిజప్రతిపత్తికి భంగకర మని వారు భావింపలేదు. తనకు తెలియని దానిని నేర్చినవారు, నేర్చుకొనువారు సాహితీలోకములో నున్నారని వారి విశ్వాసము. జ్ఞానవైభవము సోడు ముట్టిన వారి లక్షణ మిల్లే యుండును. సత్యము పట్ల కొలదిమీఱిన నమ్మిక కలవారి తత్త్వ మిల్లే యుండును. ఇతరులు రచించిన కావ్యములకు, విమర్శగ్రంథములకు పీఠికలు వ్రాయుటయందు, చారిత్రాత్మకములయిన నవలలను పరిశీలించుట యందు వారి సహృదయత స్పష్టముగా గోచరించును. ఈ గుణమువలననే వారు కృతిభర్తలు కాగల్గిరి. శ్రీ విశ్వనాథ "ఆంధ్రప్రశస్తి", సి. నారాయణరెడ్డిగారు 'కర్పూరవసంతరాయలు' తిరుమల రామచంద్రగారు "లిపి - దాని పుట్టుపూర్వోత్తరాలు" నేలటూరి వేంకటరమణయ్యగారు "మధుర తంజావూరునాయక రాజులనాటి ఆంధ్ర వాఙ్మయ చరిత్ర" సోమశేఖర శర్మగారికి సమర్పించిరి. సోమశేఖర శర్మగారు తూర్పు చాళుక్యుల చరిత్ర వ్రాయుటలో ఒక కొన్ని పొరపాటులు చేసిరి. నేలటూరి వేంకటరమణయ్యగారా పొరపాటుల నెత్తిచూపిరి. శర్మగారు మహానందభరితులై వెంటనే తన తప్పులను గుర్తించిరి. విశేషమేమనగా శర్మగారే యీ విషయము చెప్పిరి. వారి యాత్మ పరిశోధన మంతటి గాఢమయినది. చరిత్రకారులతో పండిత ప్రకాండులలో వారి కభిప్రాయభేదములు లేకపోలేదు. ఆ యభిప్రాయభేదమును మధుర మందహాసముతో వ్యక్తీకరించెడివారు. అంతేకాని యితరులను రచ్చకీడ్చి తూర్పారబట్టెడివారు కారు. ఇతరుల అభిప్రాయములను విమర్శించు నపుడు సత్యతకు భంగము కల్గించెడివారుకారు. జీవనోపాధికై యట్టిటు తారాడుట వలన వారు శిష్యుల నెక్కువగా దేశమునకు సమర్పింపలేక పోయిరి. వారి శిష్యులలయినవారిలో టి. యన్. రామచంద్రన్ గారు, రాళ్ళబండి సుబ్రహ్మణ్యము గారు ముఖ్యులు. రామచంద్రన్ గారు "సోమశేఖర శర్మగారి పాదములకడ చరిత్ర నేర్చినాడ" నని యొకానొకచో సగర్వముగా ప్రకటించిరి. సుబ్రహ్మణ్యముగారి తలంపుగూడ నిదియ.

ఇట్టి మహా పరిశోధకునకు, ఉత్తమరచయితకు, సుగుణగణ పూర్ణునకు తెలుగునాడు ఎంతవిలువ యిచ్చి ఏమి సమర్పించినది ?

"డిగ్రీలు" లేని పాండిత్యంబు వన్నెకు
రాని యీపాడు కాలానఁబుట్టి
నీ చరిత్రజ్ఞాన నిర్మలాంభఃపూర
మూసరక్షేత్ర వర్షోదకమయి
చాడీలకు ముఖప్రశంసల కీర్ష్యకు
స్థానమైనట్టిలోకాన నుండి
నీ యచ్చతర కమనీయ శీలజ్యోత్స్న
అడవిగాసిన వెన్నెలగుచు చెలఁగి
అంతెకాని గౌరీశంకరాచ్ఛ శృంగ
తుంగము త్వదీయము మనస్సుపొంగి తెలుఁగు
నాటి పూర్వచరిత్ర కొణాచియెల్ల
త్రవ్వి తలకెత్తలేదె యాంధ్రజనములకు

(ఆంధ్ర ప్రశస్తి.)

# వృద్ధుడు

నిండగు నూరేళ్ళు నిండుటకు
నుండెను పది దినముల వ్యవధి
ఆఖరిక్షణ మెపుడు వచ్చునోనని
ఆశపడుచుండె నా వృదుడు.

ఎంగిలిఆకు ముంగిటపడ
ముందుకొరగి ఆత్రుతతో
వెదకె పిడికెడు మెతుకులకు
చినిగిన ఎద ఆకలితో అలమటించె.

ఆతని స్తితి అతిదీన స్తితి
నివాస మొక చీకటి ప్రవాసం
మండు ఎండలలో ఎండుటాకుల
నడుమున నుండె నా పండు ముసలి.

తడియారిన పెదవులు
చీకి చివికిన శరీరము
జడలు గట్టిన తెల్లటిజుత్తు
చెప్పక చెప్పు నతడతి వృదుడని.

ఆ గర్భ శ్రీమంతు డొకప్పుడు
గంజికి గతిలేదిప్పుడు
బాంధవ్యము త్రెంచుకొని
వెళ్ళిరి బంధు మిత్రాదులు.

లోపించిన చక్షువులలో
వ్యాపింపగా అంధకారము
బ్రతుకుపై రోసి, భుక్తికిలేక
ముక్తిని కోరుకొనె నా అంధుడు.

చలనము లేని ఆ కట్టెను పలు
కట్టెలతోచేర్చి, అగ్ని నంటించగా
గుడిలోని గంటలు గణగణ మ్రోగ
పట్టెడు బూడిద గాలిలో విహరించె.

సిహెచ్. రమేష్‌బాబు
IInd B. Sc.

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# "అంతా మనమంచికే"

యం. మురళీకృష్ణ, II B. Sc.

"అబ్బా" అని మరొక కేకపెట్టాడు వేణు టీచరుకొట్టే దెబ్బలుకోర్వలేక. "నిజంచెప్పు వెధవా లేకుంటే ఈరోజున అంతుతేలుస్తాను. ఇదివరకుకూడ చాలాసార్లు విన్నాను క్లాసులో ఏదో ఒకటి పోతుందని. ఇలా ఎంతమంది వస్తువులు ఎన్ని దొంగిలించావుచెప్పు. మర్యాదగా కరణంగా రబ్బాయిగోపి పుస్తకం యిచ్చావా సరేసరి, లేకపోతే నీ చర్మం ఒలుస్తాను" అంటూ మరొక దెబ్బవేశారు వీపుమీద.

"సార్! నాకేం తెలీదుసార్ అసలు నేనేం ఎరుగనుసార్. గోపీ పుస్తకం ఎవరుతీశారో నాకేం తెలీదు. నేనేం దొంగిలించలేదుసార్ అమ్మో! కొట్టకండిసార్" అని ఏడుస్తూ చెప్పాడు "ఆరేయ్ వేణూ! అబద్ధమాడ తప్పించుకోలేవు తెలుసా? ఈరోజు నీపాపం పండింది. దొరికావ్ అసలు గోపీపుస్తకం నీ పుస్తకాల్లో ఎందుకుంది. ముందుచెప్పు?" "ఏమోసార్! నేను యింటర్ వెల్ లో నాపుస్తకాలు డ్రాయర్లోవుంచి బైటి కెళ్లొచ్చానుసార్. తరువాత నా పుస్తకాలు చూసుకోలేదు." "వెధవ అబద్ధాలుకూడా నా పైగా! సరే నీ క్లాసయింతరువాత నీ పనిచెప్తాను. అంతవరకు బెంచిమీద నిలబడివుండు" అన్నారు టీచరు.

తరువాత పాఠం మొదలుపెట్టారు. వేణుకు ఏడ్చి ఏడ్చి ఎక్కిళ్ళురాసాగాయి. తన తప్పులే కున్నా కొట్టారు టీచర్. తను దొంగిలించలేదని నిజం చెప్పినా వినిపించుకోలేదు. ఒళ్ళంతా పచ్చి పుండులావుంది. వీపునిండా బెత్తం వాతలు పడ్డాయేమో శరీరం కదిపితే నొప్పిపుడుతుంది. ఒకసారి చేతులు చూసుకున్నాడు వేణు. అక్కడక్కడ చర్మం చిట్లి రక్తం వస్తుంది. టీచరుమీద పట్టరాని ఉక్రోషం వచ్చింది. కోపం వచ్చింది. వచ్చేదుఃఖం బలవంతంగా ఆపుకుని మౌనంగా ఆలోచించడం మొదలుపెట్టాడు. మేష్టారు సంగతి నాన్నకుచెప్తే అమ్మో! ఇంకేమైనవుందా. అసలే ఆయనకు తన్ను చూస్తేనేకోపం. తను అల్లరిగా తిరిగుతున్నానని రోజు కొక పోట్లాట తీసుకవస్తానని తనమీద ధుమధుమలాడు తుంటారు.

వేణు వాళ్ళ నాన్న పరంధామయ్యగారు ఏమంతకలవాడు కాదు. బ్రతికిచెడ్డమనిషి. తానున్న

వూర్లోనే తాలూకాఫీసులో గుమాస్తా వుద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. వేణుకంటే పెద్దది రమ. రమ పుట్టినప్పుడు పరంధామయ్యగారి స్థితి బాగుందనేచెప్పాలి. ఆయనకు బాగా వున్నరోజుల్లో తినకలిగినంతతిని ఏదోశక్తికొలది, ఇతరులకు పెట్టేవారు. భార్య లక్షుమ్మగారుకూడ మంచిగావుంటూ నలుగురికి తల్లో నాలుకగా మెలిగి భర్తకుతగిన దనిపించుకుంది. రమకు రెండవ ఏడువచ్చే సరికి వాళ్ళకష్టాలు ప్రారంభమయ్యాయి అప్పటికింకా వేణు పుట్టలేదు. పరంధామయ్యగారికి బంధుప్రీతి ఎక్కువ. తగినట్లు మొగమాటపు మనిషి. కాబట్టి ఎప్పుడూ ఎవరో ఒకరు వారింట్లో తిష్టవేసి వారం పదిరోజులుకాందే కదిలేవారు కాదు. రానురాను రాబడి తగ్గింది. అప్పులు పెరగసాగాయి. ఐనప్పటికి పరంధామయ్యగారు తన ప్రతిష్టకేం భంగం వస్తుందోనని మొగమాటంకొద్దీ కాలం గడపసాగారు.

ఉన్నట్లుండి పరంధామయ్యగారి ఆస్తంతా అప్పులవాళ్ళపాలయింది. నలుగురూ తలోమాట న్నారు. 'మరీ అంతవిరగబాటు ఎందుకాయనకు ?' అని ఒకరు. 'చేసుకున్నవారికి చేసుకున్నంత' అని మరొకరు. "మేం మొదటినుంచి చెప్తున్నాము. వింటేగా" అని వేరొకరు అన్నారు. అన్నీవిని మౌనం వహించారు పరంధామయ్యగారు. "చెరువులో నీళ్ళయిపోగానే కప్పలు వెళ్ళిపోయాయ్. పూలమ్మినచోట కట్టెలమ్మలేక ఆవూరునుంచి వేరొకవూరికి మార్చారు కాపరాన్ని. ఊరుమారిన రెండు నెలలకు వేణుపుట్టాడు. ఆ కొత్తవూళ్ళో ఎలాగోలాగ తంటాలుపడి చివరకేదో ఆఫీసులో చిన్న ఉద్యోగం సంపాయించారు పరంధామయ్యగారు. ఆవచ్చే కొద్దిపాటి జీతంతో చాలీచాలని తిండితింటూ భారంగాగడుపు కొస్తున్నారు సంసారాన్ని. వేణు కడుపునపడ్డప్పుడే తమకు కష్టాలు మొదలయ్యాయని పరంధామయ్యగారికి కొడుకంటే ఒకవిధమైన ద్వేషభావం కలిగింది. కొందరీ లోకంలో కొచ్చేటప్పుడు తమతోపాటు ఆనందాన్ని తెచ్చి తమవారికి సంతోషం కలిగిస్తారట. అలాగే మరికొందరు కష్టాలు మూట కట్టుకుని వస్తారట. ఈభావాలు పరంధామయ్యగారి మనస్సులో బాగా నాటుకున్నాయి. ఈమాటే భార్యతో ఒకటి రెండుసార్లు చెప్పివిడిచాడు. పాపం, ఏంచేస్తుందా మాతృహృదయం ?" కష్టాలు మొదలైనపుడే పుట్టడం వాడి తప్పా ? దేవుడు మనమీద చిన్న చూపు చూచాడని ఎందుకనుకోకూడదు." అని సర్దిచెప్పేది భర్తకు. ఒక్కోసారి ఆయన అనే మాటలకు బదులు చెప్పలేక తనలో తనే కుమిలి కుమిలి ఏడ్చేది. "భగవంతుడా ! ఈబిడ్డను నాకిచ్చి నాకడుపున శోకం పోశావే ?" అని మొఱపెట్టుకొనేది.

క్రమంగా వేణు పెద్దవాడు కాసాగాడు. పరంధామయ్యగారు ప్రొద్దస్తమానం ఆఫీసుపనితో సతమతనువుతూ కొడుకుని గురించి అంతగా పట్టించుకొనేవాడుకాడు. ఆఫీసునుంచి రాగానే భార్య యిచ్చిన కాఫీ అనబడేది త్రాగి వుసూరుమంటూ ఈజీచైర్లో కూర్చుని గతాన్ని జ్ఞాపకం చేసుకుంటూ బాధపడటం అలవాటైంది. ఇకపోతే ఆయనభార్య లక్షుమ్మగారు కోడికూసింది మొదలుకొని ఇంటిపనులతో విసిగివేసారి పోయేది. కనుక ఆమెకూడ కొడుకు బాగోగులు చూడక నిర్లక్ష్యం చేసింది. పైగా ఆమెకు వయస్సు పెరుగుతున్నకొద్దీ అనారోగ్యం ఆవరించింది. ఇలాంటివాతావరణంలో పెరుగుతున్న వేణుకు క్రమంగా అల్లరిచిల్లర స్నేహితులు ఎక్కువయ్యారు.

వేణు ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయి. రోజూ ఎవరో ఒకరు ఇంటిమీదకు పోట్లాటకు వచ్చేవారు. వాళ్ళకు నచ్చచెప్పి పంపే సరికి లక్షుమ్మగారికి తలంప్రాణం తోకకువచ్చేది. కోపంతో వాడ్ని యిష్టమొచ్చినట్లు కొట్టి తరువాత దుఃఖించేది. చిరాకుతో యిల్లుచేరిన పరంధామయ్యగారికి విషయం తెలిసి మరినాలుగు తగిలించేవాడు, ఇదీవరస.

తల్లి తన్ను కొట్టినప్పుడు ఒక్కోరోజు, వేణు యింటికిరాకుండా ఏ గుళ్ళోనో ఏ తోటలోనో ఒంటరిగా కూర్చుని ఏడ్చేవాడు తనస్థితికి. ఒక్కో సారి అతని మనసంతా మారిపోయేది "అమ్మ నాన్నలు నాకింతగా ఎందుకు చెపుతున్నారు? వాళ్ళు నాహితమేగా కోరేది. కుర్చీలో కూలబడ్డ నాన్నను చూస్తుంటే జాలివేస్తుంది. కాని నేనేం చెయ్యగలను?" అమ్మ నాన్న ఒక్కొక్కసారి పరాయివాళ్ళు తమ యింటిమీదికి వచ్చినప్పుడు "ఒరే వేణూ! ఎందుకురా మా ఈ బాధను అర్థం చేసుకోవు? మేము నిన్నుకన్నందుకు మాకు నీ వొరిగించేది యిదా? నాయనా! పరులజోలి మన కెందుకు చెప్పు? బుద్ధిగా చదువుకొని అందరిచేత ఔననిపించుకో. ఇలావుంటే ఎవరి కవమానమో తెలుసా? నీకేం కుర్రవాడివి. మంచిచెడ్డలు తెలియవు. అందరూ వేలెత్తి మమ్మల్నే అంటారు రా" అని మరీ చెప్పేవారు. అప్పుడప్పుడు అక్కయ్యకూడ యిలాగేచెప్పేది. అప్పుడు వినక పోయినా ఇప్పుడు తలచుకుంటే వాళ్ళమాటలు నిజమేననిపిస్తున్నయ్. రేపటినుంచి తప్పక అలాగే చేయాలి. బుద్ధిగా చదువుకోవాలి కాని మళ్ళీ మరుసటిరోజు యథాప్రకారం.

ఇప్పుడు వేణుకు పదమూడేళ్ళు. సెకండుఫారం చదువుతున్నాడు. అక్క రమ పెద్దతరగతి చదువు తుంది. తమ్ముడికికూడ చదువు చెపుతుంది. కాని వాడికి పెద్దవాళ్ళమాట చెవికెక్కదు.

వేణుసంగతి వాళ్ళకుటుంబస్థితి వాళ్ళ మాస్టా రుకుకూడ బాగా తెలుసు. వాణ్ణి మార్చటానికనేక ప్రయత్నాలు చేశాడు. చెప్పేటప్పుడు తలవూపే వాడు. తరువాత మామూలే. మాస్టారుకి వాడంటే కోపం వచ్చినా మనస్సులో ఏదో చెప్పరాని ప్రేమ. అదే ఆయన వాడికి బుద్ధులుచెప్పటానికి కారణమేమో?

ఆరోజు ప్రొద్దున్నలేవగానే ఎవరిముఖం చూశాడో వేణు. క్లాసుకువెళ్ళగానే మేస్టారుచేత ఉత్తపుణ్యానికి దెబ్బలు తిన్నాడు. నిజంగా తను నిరపరాధి. తనకేం తెలియదు. మాస్టారు కోపం పట్టలేకపోయారు. బాగా కొట్టారు. వేణు అహం దెబ్బతింది.

బెల్ కాగానే వేణు మాస్టారు కళ్ళబడకుండా గబగబా బల్లదిగి పుస్తకాలందుకొని బయటికి పరుగెత్తాడు. గోపీ పుస్తకం అక్కడే వొదిలేశాడు. వెనక్కుతిరిగితే ఎక్కడ మాస్టారి కంటబడవలసి వస్తుందోనని ఒక టేపరుగు...

వేసవికాలం కాబట్టి మధ్యాహ్నపుటెండ మండిపోతున్నది. వీధులలో జనసంచారమేలేదు. వేణు వూరిబయటికి వెళ్ళి తాటితోపులో నిలుచు న్నాడు. అతని పసిమనసు పరిపరివిధాల పోతున్నది. తను నిరపరాధి అయినా దొంగతనం నేరం తన మీదపడ్డది. 'తాను దొంగ' అనేభావం అతనికి ఎంతోబాధ కలిగించింది. ఎక్కడో దూరంగా ఒక పోలీసు కనిపించాడు. పోలీసులు దొంగలను పట్టుకునేందుకేగా? అతనికెందుకో భయం కలిగింది. ఒళ్ళంతా చెమటలుపట్టి గుండెదడ ప్రారంభమైంది. తననుకూడ దొంగతనం నేరానికి పోలీసులు పట్టుకుంటారేమో! మేస్టారు తనను అందుకేగా కొట్టింది?

పోలీసులను గురించి అనుకోగానే వేణుకి కళ్ళు బైర్లు కమ్మేశాయి. గజగజ వణకసాగాడు. ఎవరో దూరంగా వస్తున్నట్లు కన్పించింది. ఇక తనక్కడ నిలువకూడదు. వాళ్ళు తనను తీసుకెళ్ళి పోలీసుల కప్పగిస్తే! అమ్మో? భయం ఎక్కువైంది. ఇంకేమీ ఆలోచించకుండా చేలల్లో అడ్డంగాపడి పరుగె త్తాడు. వెనక్కితిరిగి చూసే ధైర్యంకూడా లేదు. వెనుకనుంచి తనను తరుముకొస్తున్నట్లున్నారు. వాళ్ళకి దొరక్కుండా తప్పించుకోవాలి. తనను పట్టుకొన్నారా జైల్లో పడ్డాడన్నమాటే. తిరిగి చూస్తే తన్ను గుర్తుపడతారేమో? ఆయాసం ఎక్కువైంది. కాళ్ళు తడబడుతున్నయ్. కళ్ళు

తిరుగుతున్నట్లున్నయ్. అల్లంతదూరంలో రైల్వే స్టేషను కన్పించింది. బ్రతికానుకొని బాగా పరిగెత్తాడు. రైలు కదలబోతుంది. ఒక్కపరుగున వెళ్ళి ఏదోపెట్టెలో ఎక్కేశాడు వేణు.

నెమ్మదిగా రైలు కదిలింది. తలుపుప్రక్కగా నించున్నాడు వేణు. జనంచాలా రద్దీగావున్నారు. అందుచే ఎవరూ అతన్ని గమనించలేదు. గుండెలు పీచుపీచుమంటున్నాయ్. ఇంతలో ఏదో స్టేషను వచ్చింది. భయంతో దిక్కులుచూస్తున్న వేణుకు ఒక పోలీసు కనపడ్డాడు. భయం మరీ ఎక్కువైంది. ఒకమూలకు నక్కిపోయాడు. రైలు మళ్ళీ కదిలింది నాలుగైదు స్టేషన్లు దాటిపోయాయి, భయం కొంచెం తగ్గినట్లయింది. ఊపిరితిత్తుల నిండుగా గాలిపీల్చుకున్నాడు వేణు. ఆకలివేస్తున్నట్లుంది. ఇంతవరకు తట్టుకోగలిగాడు ఎలాగోలాగ. ఇక ఆగలేకపోయాడు. జేబుచూచుకుంటే ఒక అణా దొరికింది. ప్రొద్దున్న అక్కయ్య తనకిచ్చింది. ఏమైనా కొనుక్కోమని. సరేనని రైలు ఆగగానే దిగి ఆ అణాకు వచ్చింది కొనుక్కొని తిని కడుపునిండా నీళ్ళుత్రాగాడు. ఇంతలో కొంత మంది పోలీసులు ఎవరినో తరుముతూ పరిగెత్తుకు వస్తున్నారు. అది చూడగానే వేణుకు మళ్ళీ గుండెదడ ప్రారంభమైంది. వాళ్లు తన్ను పట్టుకోటానికే వస్తున్నారేమో! తను ఎక్కివచ్చిన రైలు యిప్పుడే కదిలేట్లు లేదు. పోలీసులు తనకు మరీ దగ్గరగా వచ్చేసారు. ఇక అక్కడ వుండకుండా స్టేషన్ అవతలివైపుకు పరుగెత్తాడు.

ఇకముందు ఏంచేయాలో అర్థం కావడంలేదు. వేణుకు చీకటిపడసాగింది. మళ్ళీ ప్లాట్‌ఫారం మీదకువచ్చి రైలు ఎక్కుదామా అంటే పోలీసులు తనకోసం తిరుగుతున్నారేమో! ఏమీ తోచడంలేదు. స్టేషనంతా తెగతిరిగాడు. ఎక్కడ చూచినా జనమే. ప్రయాణాలొందరలో ఉన్న వాళ్ళు కొందరు, కబుర్లు చెప్పుకునేవాళ్ళు కొందరు. తనలాగా తిరిగేవాళ్ళు కొందరు. నిద్ర పోతున్నవాళ్లుకొందరు, కన్పించారు వేణుకు. అంతా విచిత్రంగా క్రొత్తగా కనిపించింది. అంతా కోలాహలంగావుంది. మరి తనను ఒక్కరూ పలకరించరేం? తను చెయ్యరానితప్పు చేసాడుగా. తనంటే ఎవరికీ అక్కరలేదేమో.

క్రమంగా చీకటిపడింది. స్టేషన్లో జనం రద్దీ కొంచెం తగ్గి నట్లుంది. రాత్రి ఎనిమిది కావస్తుంది. వేణు ఆకలికి వుండలేకపోతున్నాడు. ఎవరిని అడుగుతాడు? ఇంటిదగ్గరైతే అమ్మ తను అలిగినా ఏంచేసినా బ్రతిమిలాడి అన్నంపెట్టేది. అమ్మ కాకపోతే అక్కయ్య. తనవూళ్ళో అందరూ తెలిసినవాళ్ళే. ఎక్కడైనా వుండవచ్చు. ఇక్కడో ఎవరూ తనకు తెలియదు. అందరూ క్రొత్తవారె. తిరిగి తిరిగి కాళ్ళు చచ్చుపడ్డాయ్. నొప్పిగా కూడ వుంది. ఇక అడుగు ముందుకు వెయ్యలేడు. తన పరిస్థితికి వేణుకు ఏడ్పువచ్చింది. నిశ్శబ్దంగా ఏడ్చాడు. లేకుంటే ఇంటికి వెళ్ళిపోతే? అమ్మో! పోలీసులు! మళ్ళీ కడుపునిండా నీళ్ళుత్రాగి వచ్చి దగ్గరలో ఒక సిమెంటుబెంచిమీద పడుకున్నాడు ఉక్కపోస్తుంది. దోమలు నిద్రపోనివ్వడంలేదు. అటూ ఇటూ దొర్లినపుడల్లా కడుపులో నీళ్ళు 'బుడ బుడ' మంటున్నయ్. కొంతసేపటికి మాగన్నుగా నిద్రపట్టింది వేణుకు.

వేణు యింట్లో అతడు వెళ్ళిపోయినతరువాత వాళ్ళతల్లి తండ్రులు వాడికోసం కాళ్ళరిగేలా తిరిగారు. బంధువుల యిండ్లకు ఉత్తరాలురాసి కనుక్కున్నారు. కాని ఫలితం శూన్యం. ఎంతైనా కన్నప్రేమ. పరంధామయ్యగారు కొడుకుమీద బెంగతో సగం చిక్కిపోయారు. ఆఫీసుకు వెళ్ళటం లేదు. ఇక లక్షమ్మగారు కొడుకు కనపడ్డంలేదని తెలిసిన దగ్గరినుంచి కంటికి మంటికి ఒకేధార. నిద్రపోయి ఎన్నాళ్ళయిందో కండ్లు ఎర్రగా వాచాయి. ముఖం లోతుకు పీక్కుపోయింది. మంచంలో పడింది. రోజులుగడుస్తున్నకొద్దీ ఆమెరోగం ఎక్కువకాసాగింది. డాక్టర్లకు

చూపిస్తే మనోవ్యాధి అన్నారు. ఉన్నట్లుండి ఆమెకు ఆయాసం ఎక్కువైంది. 'వేణూ' అని ఒకటే కలవరింతలు, డాక్టర్లిక లాభంలేదన్నారు. వేణువస్తే ఆమె బ్రతుకుతుందేమో అన్నారు. 'వేణూ' అనటానికి కూడ శక్తిలేకపోయింది. అలాగే ఆయాసంతో ఆమె చివరసారిగా 'వేణూ' అని ఒక్కగావు కేకపెట్టి కన్నుమూసింది. ఇల్లంతా గొల్లుమన్నారు.

'అమ్మా' అని గట్టిగా కేకపెట్టాడు వేణు సిమెంటు బెంచిమీదనుంచి క్రిందపడి. నిద్రపోతున్నారేమో ఎవరికి అతనికేక విన్పించినట్లు లేదు. వాడికి ఏమిజరిగిందో అర్థంగావడంలేదు. అంతా అయోమయంగావుంది. కళ్ళు నులుముకొని చూచాడు. ఎగురుగా తనిదివరకున్న స్టేషనే. అయితే తను కలకన్నాడో? ఏమో? ఆకల తలచుకుంటేనే ఒళ్ళు జలదరిస్తోంది. "వెంటనే ఏమైనాసరే ఇంటికి వెళ్ళాలి. ముందు అమ్మను చూడాలి" అనుకొని లేచి మళ్ళీ ఫ్లాటుఫారంమీద కొచ్చేడు. అంతలో ఒకరైలు కదులుతుంది. ఇక ఆలోచించకుండా ఎక్కేసాడు. ఇంటిమీద ఆలోచనలతో గడిపాడా రాత్రి వేణు.

తెల్లవారింది ఏదో స్టేషనువచ్చింది పరకాయించిచూచాడు. ఆశ్చర్యం సంతోషంకలిగాయి. అతను బయలుదేరిన స్టేషనే. ఆరైలు ఎక్కడికి తీసుకుపోతుందోనని భయపడ్డాడు. కాని చివరకు తనవూరికే జేర్చింది. ఇంటికి ఎప్పుడుపోతానా అనే ఆతృతపెరిగింది. దిగి యింటివైపు నడకసాగించాడు.

"ఎంత నడిచినా దూరం తరగదేం? ముందు అమ్మనుచూచి క్షమాపణ చెప్పుకోవాలి. నాన్న కూడ నాకోసం దిగులుపడుతున్నాడేమో. ఎందుకు పడడు. నాన్నకు నామీదప్రేమే లేకుంటే నాకోసం అన్నికష్టాలుపడతాడా? నా మేలుకోరే వారందరికి దూరంగా వెళ్ళిపోదామనుకున్నాను. ఎంత బుద్ధితక్కువపనిచేసాను? తనయింట్లోలేంది పరాయిచోట దొరకుతుందంటే తన అవివేకానికి నవ్వువచ్చింది వేణుకు. "ఆలోచిస్తూ నడిచేసరికి ఎదురుగా వూరుకనపడింది. ఆతృత ఎక్కువైంది. భయంకూడ కలిగింది. పరుగెత్తాడు ఇంటికి.

ఇంటిదగ్గరికి వెళ్ళేసరికి అంతా నిశ్శబ్దంగావుంది వేణుగుండెల్లో రైళ్ళు పరుగెత్తాయ్. తలుపుదగ్గర నుంచుని తొంగిచూసాడు. అమ్మ ఒక మూలగా ఏడ్చిఏడ్చి నిద్రపోతుంది. నాన్న ఈజీచైరులో కండ్లుమూసుకు కూర్చున్నారు. ఇక వుండలేక పోయాడు. 'అమ్మా' అని ఒక్కసారి పిలిచాడు. ఆ కంఠంలో ప్రేమ, ఆప్యాయత, పశ్చాత్తాపం స్పష్టంగా కనిపిస్తున్నాయి. నిద్రపోతున్న లక్షుమ్మగారు 'ఎవరూ' అని తలుపువైపుచూచి "నాయనా వచ్చావా" అని పరుగెత్తి ఒక్కసారి కొడుకుని కౌగలించుకుని ఏడ్చింది. పరంధామయ్యగారు సంతోషంతో కళ్ళు తుడుచుకున్నారు. లక్షుమ్మగారు ఎక్కడికి "వెళ్ళావురా ఇంతవరకు? నీవేమైపోయావో నని నిన్నటినుంచి తిరుగుతున్నాము. మా మీద కోపంవస్తేమటుకు అలా వెళ్ళిపోవడమే? నీకేం తెలుసురా కడుపుతీపి. అసలు నీకు మనసెలా వచ్చింది వెళ్ళిపోవటానికి. మీ నాన్నవైపుచూడు. నీకోసం ఎంతదిగులుపడుతున్నారో" అంది ఏడుస్తూ. అదంతా వినేసరికి వేణుకు దుఃఖం కట్టలుతెంచుకు ప్రవహించింది. భోరున ఒక్కసారి ఏడ్చేసాడు. జరిగిందంతా తల్లికిచెప్పాడు. పరంధామయ్యగారు "ఎంతపని చేసావు వేణూ! మాస్టారు నీకోసం ఎంతో కష్టపడ్డారే అలాంటి మంచివాళ్ళపట్ల యిలాగేనా ప్రవర్తించడం? ఆయనదగ్గరకుపద పోయివద్దాం పద. జరిగినదేదో జరిగింది." అని కొడుకుతలను ప్రేమగా నిమిరారు. వేణుకు సగంబరువు తగ్గినట్లయింది. పారిపోయినందుకు ఏమంటారోనని భయపడ్డాడు తను. ఎంతమంచివారు! నాన్నకాళ్ళమీదపడి క్షమాపణ చెప్పుకుని ఇకమీదట తను బుద్ధిగావుంటానని చెప్పాడు. చాలా సంతోషించారు పరంధామయ్యగారు లక్షుమ్మగారు.

అందరూ మేస్టారుగారింటికి వెళ్ళారు. రమ తమ్ముని "భయంలేదులే మన మాస్టారేగా" అని సముదాయించింది. తల్లి తండ్రులుకూడ ఫరవా లేదని చెప్పారు. కాని వేణుకు ధైర్యం చాలటం లేదు. తనుచేసిన అపరాధం అదే, కనపడకుండా పోవటం... తలచుకుంటే భ య ం వే స్తుం ది. నెమ్మదిగా లోపలికిపోయారు. మాస్టారు మంచం మీద పడుకుని వున్నారు. కళ్ళుమూసుకుని ఏదో ఆలోచిస్తూ వున్నారు. చుట్టూ వేణుక్లాసు కుర్రాళ్ళు కొంతమంది వున్నారు. వేణుకు కళ్ళనీళ్ళు జలజల రాలాయి. "మాస్టారూ" అని నెమ్మదిగా పిలిచాడు. మెల్లగా కళ్ళెత్తిచూసారు మేస్టారు. ఆయనకు చాలా సంతోషమైంది. వేణుని చూడగానే పట్టలేని ఆనందం కలిగింది ఆయనకు. వేణు మాస్టారుకాళ్ళమీదపడి ఆయన పాదాలను తడిపివేసాడు. కన్నీళ్ళతో ఎంతో చెప్పుకుని మాస్టారును క్షమాపణ కోరుదామను కున్నాడు. కాని కంఠం పూడ్చుకుపోయింది. ఉద్వేగంతో మాటలురావడంలేదు. "నన్ను క్షమిం చండి మాస్టారూ" అని మెల్లగాఅని కాళ్ళు గట్టిగా పట్టుకుని ఏడ్చాడు వేణు. మాస్టారు మనసు జాలితో నిండిపోయింది.

చిరునవ్వుతో వేణుని లేవదీసి తన ప్రక్కన కూర్చొపెట్టుకొన్నాడు. కన్నీళ్ళు తుడిచి తల నిమురుతూ 'ఛ! ఏమిటది వేణూ! ఇంకా ఎందుకు ఏడవటం నీవేం తప్పు చేసావసలు నిన్నుక్షమించ టానికి ? ఏదో చిన్నతనం కొద్దీ చేశావు. ఒక విధంగా నేనే తప్పుచేశానేమో! నిజానిజాలు తెలుసుకోకుండా నిన్ను కొట్టాను.లే మరేం పర్వా లేదు" అన్నాడు ఆప్యాయంగా. ఆశ్చర్యంతో చూస్తున్నాడు వేణు మాస్టారువైపు. తను మళ్ళీ ఏమన్నా కలకంటున్నాడా ? జరిగేదంతా నిజమా అనిపించింది.

"అసలేం జరిగిందో తెలుసా ! ఆరోజు నీపుస్త కాల్లో గోష్పీపుస్తకం ఉంటే నిన్ను కొట్టానా ? అప్పుడు నీవు తీయలేదనిచెప్పావు కూడ. కాని నేనే వినిపించుకోలేదు. తరువాత నీవు పారిపోవ టం జరిగింది. నిన్నరాత్రి ఎప్పుడో సరిగ్గా జ్ఞాపకం లేదు మనక్లాసులో రాము లేడూ ? వచ్చి నాకు అంతా చెప్పుకున్నాడు. తనే నీపుస్తకాల్లో గోపిపుస్తకం పెట్టానని, తమాషాకు పెట్టానని, ఇలా జరుగుతుందనుకోలేదనిచెప్పి వెళ్ళాడు. మరి నీవు దొంగతనం చేయలేదుగా అంచేత నీవు తప్పు చేయ్యలేదన్నమాట. అడుగో రాముని చూడు ఎలా ఏడుస్తున్నాడో తను చేసినపనికి" అని చూపించారు. మాస్టారు.

రాముని చూచాడు వేణు. జరిగిందంతా మరచి పోయి ఒక్కసారి వెళ్ళి స్నేహితుని కాగలించు కున్నాడు. రాము కళ్ళవెంట నీళ్ళురాలాయి. బహుశా వేణు తనను క్షమించాడని ఆనందభాష్పా లేమో ! మెల్లగా "నన్ను క్షమిస్తావుకదు వేణూ" అన్నాడు. వారినిష్కల్మషమైన స్నేహం చూచి మాస్టారు చిరునవ్వుతో కూడిన మొఖంలో కాంతి రేఖ తళుక్కునమెరిసింది.

తరువాత అందరూ బయటికివచ్చారు. వేణు రాముచేతిని పట్టుకొని మరొకచేత్తో అక్కయ్య చేతిని పట్టుకుని నడుస్తున్నారు. దూరంగా పోలీసు కనిపించాడు. అయినా తన కిప్పుడేం భయంలేదు. తను దొంగకాడు. ముఖ్యంగా మాస్టారు తనను క్షమించారు. అందువల్ల తనను పోలీసులు పట్టు కోరు. ఎప్పుడూ మంచిగావుండి, అ ం ద ర్ని ప్రేమతో చూసుకుంటూవుంటే, ఎవరికీ ఏ అప కారమూ చెయ్యకపోతే తననెప్పుడూ పోలీసులు పట్టుకోరు.

వేణు ధైర్యంగా ముందుకు అడుగులు వేశాడు. " పెద్దలూ ఉ పా ధ్యా యు లూ మనలను శిక్షిస్తారు?" అయినా అది అంతా మనమంచికే అని పించిందతనికి.

3)

# నాడు - నేడు

పి. పి. సారధి,
III B. Sc., C. B. Z.

## నాడు :

గతకాలపు వీణానాదం
సుందరాంగుల యందెలరావం
కవిత్వ మాధురి రసప్రవాహం
ప్రాచీన కాలపు ప్రశాంత జీవనం.

దేశభక్తుల ప్రబోధగీతం
జానపదుల విలాసగానం
ఉల్లాసపర్చే నర్తకి నాట్యం
నాటికాలపు ప్రశాంత జీవనం.

సాహిత్య సేవకులు నడపిరి గంటం
స్వేచ్ఛాప్రియులు కలపిరి కంఠం
ధరించినారు దీక్షాకంకణం
ఖండించినారు దాస్య శృంఖలం.

అణుమాత్రం జంకనిధైర్యం
ప్రాణంసైతమర్పించేత్యాగం
దేశరక్షణే పవిత్రాశయం
నాటివ్యక్తుల ఏకైకలక్ష్యం.

అర్చన చేసిన సుగంధధూపం
చర్చలు జరిగిన సభాస్థలం
భక్తులు చేసిన ఆత్మనివేదనం
శక్తులు కూర్చెను దానికిఫలం.

పర్వతపంక్తుల గాంభీర్యం
పర్వులెత్తే నదులవేగం
పుష్పవనములు కూర్చిన యందం
కల్పించెను ప్రకృతికి రామణీయకం.

## నేడు :

విషపూరిత మేఘారావం
మారణాయుధపు మర్మరధ్వానం
అశాంతి దేవత యపహాస్యనాదం
నేటి జీవితపు విచిత్రజీవం.

స్వార్థపరుల కోర్కెల దాహం
వ్యర్థజీవుల విషాదనాదం
పదవీవ్యామోహపాదఘట్టనం
నేటికాలపునీతికి చిహ్నం.

ప్రేలే అణ్వాస్త్రం
వ్రాలే విషధూమం
మానవ మేధాజనితం
తన జాతికే మహాపకారం.

దినం దినం అనుక్షణం
బ్రతుకు కొరకు పరితాపం
యుగం యుగం ప్రతినిమిషం
అసహాయుని జీవితం.

బలవంతుని వీరాలాపం
చెలికానిపై కాలు దువ్వడం
కలికాలపు మూఢునిధ్యేయం
ప్రళయానికి ఆగమచిహ్నం.

పెరిగెను నాగరికతా వ్యామోహం
కలిగెను నైతికపతనం
విభిన్నశక్తుల విలయతాండవం
ప్రపంచానికిక భవితవ్యం శూన్యం.

అనుబంధాలు ఆనందాలు
అనుమానపు నిలయాలు
బాంధవ్యం బాధ్యతలూ
బాధలకు వలయాలు.

భవిష్యపు బాటలపైన
జీవితమనెడి శకటముపైన
అశాంతిదేవి యారోహిస్తే
ప్రశాంతి యింధనమవబోతున్నది.



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# నాగార్జునసాగరు - మా విజ్ఞానయాత్ర

ఎ. నారాయణస్వామి,
II B.Sc., C.B.Z.

అబ్బ! ఎంతో కాలమునుండి నే గన్నకలలు ఫలవంతము లయ్యేడు కాల మాసన్నమయ్యెను. నా యాశలు నెఱవేఱు సమయమొచ్చినది. నా అదృష్టవశాత్తు నొకనాడు నేను హాస్టలు నోటీసు బోర్డునందు "నాగార్జున సాగరుకు విహారయాత్ర" యను పేరుతో నుంచిన కాగితమును జదివితిని. అతిస్వల్ప వ్యయముతో నాగార్జున సాగరు యాత్రా సందర్శన లాభము లభించుచున్నందులకు నేనెంతో యానందించితిని. కాని నలుబదిమందిని మాత్రమే ఎన్నుకొని తీసుకొని వెళ్లుదురని తెలిసి నేను చాలా నిరుత్సాహపడినమాట వాస్తవమే. అయిన ఎందుకైన మంచిదని నా పేరును గూడ వ్రాయించితిని. నా అదృష్టవశాత్తు నేను కూడ నాగార్జున సాగరు వెళ్లుటకు ఎన్నికైనాను. ఈ విషయము నాకు మిగుల ముదావహమైనది. మేము విహారయాత్రకుగాను బయలుదేరి వెడలుటకు జనవరి 13, 14 తేదీలు నిర్ణయింపబడినవి. అందుల కన్ని సక్రమమైన యేర్పాట్లు గావించబడినవి.

మేము 13వ తేది ఆదివారము వేకువజాము ననే మేల్కాని, కాలకృత్యాదులను ముగించుకొని, స్నానముచేసి, అల్పాహారమును సేవించి ఉదయము 7 గంటలకు కాలేజిహాస్టలునుండి బస్సులో బయలుదేరినాము. మా వెంట ఫాదరు వర్కీ (Vice-Principal,) మఱియు ఫాదరు ఆంటోని (Assistant warden,) గార్లు వచ్చినారు. చల్లని వేళలో, చక్కని బాటపైన, యప్పుడే యుదయించుచున్న బాలభాస్కరుని లేతకిరణముల వెచ్చదనములో, క్రిష్ణానది యిసుక తిన్నెల పైనుంచి వీచు చల్లని పిల్లతెమ్మెరలను చీల్చుకొనుచు, మేము విజయవాడ పట్టణప్రాంతమును వీడితిమి. దారివెంట మా ప్రయాణము దేవుని దయవల్ల ఎటువంటి ఒడుదుడుకులు లేకుండ సుఖప్రదముగా సాగినది. గుంటూరు ప్రాంతము నందలి చక్కగా పెరిగిన చిక్కగా, పచ్చగా యున్న పొగాకుపంటలు, ఉషఃకాంతుల లేత కిరణములలో, తళతళ మెఱయుచు బంగారు కాంతుల నీనుచున్న లావైన కంకులతో, పచ్చని ఆకులతో సర్వాలంకృతయైన ధాన్యలక్ష్మి మా యెదుట సాక్షాత్కరించినదా యని తలపింపజేయు జొన్నచేలు కన్నుల పండుగ గావించుచుండ, పగడములవంటి ఎఱ్ఱని మిఱుపపండుతో ఎంతో

శోభలనీనుచు మనస్సున కాహ్లాదము గావించు మిఱుపచెట్లను తిలకించుచు, ప్రకృతి వింత సౌందర్యమును కడు నాసక్తితో పరిశీలించుచు, మా ప్రయాణ బడలికను విస్మరించి, ఎంతో వేడుకతో మా ప్రయాణమును సాగించినాము. కొంతమంది విద్యార్థులు బస్సులో పాటలతో మాటలతో కాలమును గడిపినారు. ఈ విధమైనటువంటి ఆనందోత్సాహములతో మేము సత్తెనపల్లి యను గ్రామమును జేరితిమి. అచట మేము మాతోపాటు తీసుకొనివెళ్ళిన ఫలహారము నారగించినాము. అచటి నుండి బయలుదేరి "రెంటచింతల"యను గ్రామమును చేరితిమి. అచట మేము బస్సునుండిదిగి "The School for the Blind" (గ్రుడ్డివారి పాఠశాలను)సందర్శించినాము. ఆరోజు ఆదివారము. శెలవుదినమైనప్పటికి, అచటి విద్యాధికారి (ఫాదరు) మా పైనిగల అభిమానముతో కొంతమంది బాలబాలికలను రప్పించి, వారిచే కొన్నిమాటలను వ్రాయించి, కొన్నిపాటలను పాడించి, సంగీత వాయిద్యములను వాయింప జేసినాడు. పుట్టు గ్రుడ్డివారైన వారిని చూచునపుడు మాకెంతో జాలి వేసినది. వారు తడుముకుంటూ, కేవలము తమ చేతులతో తడుముకుంటూ, స్పర్శజ్ఞాన సహాయముతో వారి గదులనుండి వచ్చి తమ నిర్ణీత స్థానములలో వారికై వారే కూర్చుండుటచూచి, వారి దుర్విధికి, యవస్థకు మేమెంతో వగచినాము. వారి కన్నులను నిర్దాక్షిణ్యముతో పెకలించివేసిన భగవంతుఁడు, వారికి సుమధురములైన కంఠములను ప్రసాదించినాడని చెప్పవచ్చును. వారి కంఠములు కోకిలారవములు. వారు పాడిన పాటలు తీయని తేనె మూటలు, వారి పలుకులు సౌన్నాయి నొక్కులు, వారిమాట లమృత మయములు. వారు తమ సుమధురములైన కంఠములతో మాకు కొంచెముసేపు వేడుకను గల్గించి, మా ఆదరాభిమానములకు పాత్రులైనారు. తత్ఫలితముగా మేము వారి దీనస్థితికి జాలిగొని, మే మందరము మా కుచితమైన రీతిగా డబ్బును చందావేసి ప్రోగుచేసి మా తిరుగు ప్రయాణములో వారికి కాలేజీ తరుపున కాన్కగా అందజేసినాము. మే మచటినుంచి భోజనవేళకు మాచెర్ల గ్రామము చేరుకొంటిమి. అచట మేము "రామక్రిష్ణ సిమెంటు ఫ్యాక్టరీ" యందు మా బస నేర్పాటు గావించు కొంటిమి. ఆ ఫ్యాక్టరీ మేనేజరు సహకారముతో మేము మా భోజనాదులను ముగించుకొనిన తర్వాత సిమెంటు ఫ్యాక్టరీని జూడబోయితిమి. సిమెంటు ఉత్పత్తి యయ్యే విధానమును గూర్చి మావెంట వచ్చిన ఫ్యాక్టరీ "chief chemist" విశదీకరించి విపులముగా జెప్పినాడు. అచటి యంత్రాగారముల నన్నింటిని జూపినాడు. అవి పనిజేయు విధానమును వివరించి, విడమర్చి చెప్పినాడు. మేము కొంతసేపు విశ్రమించి, సాయంకాలము అల్పాహారమును తీసుకొన్న తర్వాత, 4-30 గంటలకు మాచెర్లనుండి బయలుదేరి "ఎత్తిపోతల జలపాతమును" జూడబోయితిమి. అచటి జలపాత దృశ్యము, కన్నుల పండుగ నొనరించినది. అచటి నదిపాయలు చేయు మర్మరధ్వనులు వీనుల విందుగా యున్నవి. అచటి చల్లని పిల్లవాయువులు మెల్లగా వీచుచు చిత్తాహ్లాదము గల్గించినవి. అచటి ప్రకృతి దృశ్యములు మనోరంజకములుగానున్నవి. కొంతమంది విద్యార్థులు ఎంతో ఉత్సాహముతో, ఉల్లాసముగా కేరింతలు పెడుతూ, తమతమ శరీరములపైని దుస్తులను వదలి పరుగులు పెడుతూ అచటి నీటిలో, కరుణాపూరిత మాతృమూర్తి వడిలో ఆటలాడుకొను పసిబాలురవలె, వారందరానందముతో ప్రకృతివడిలో ఈదులాడ మొదలిడిరి. ఇంతలో సూర్యుడు పశ్చిమాద్రి నస్తమించెను. చీకటి తెరలు నలుమూలల గ్రమ్మెను. దీనిని చదువునపుడు ఎత్తిపోతల యెచటగలదను అనుమానమునీకు స్ఫురింపవచ్చును. ఇది మాచెర్లనుండి, నాగార్జునసాగరుకు వెళ్ళుమార్గములో యించుమించు ఏడు, ఎనిమిది మైళ్ళదూరమందుండును. దీనిని చేరుకొనుటకు మనము కంకరరోడ్డును వదలి, దానికి ప్రక్కగా సుమారొక మైలు ప్రయాణము చేయవలసియున్నది.

మే మచటినుండి బయలుదేరి సాగరు రాత్రి శోభను తిలకించుటకు వెళ్ళితిమి. కాని మా దురదృష్టవశమున ఆ దర్శన భాగ్యము మాకు లభించ లేదు. మా రాత్రి బస మాచెర్లయందే నిర్ణయించి యుంటిమిగాన తిరిగి వచ్చునప్పటికి రాత్రి చాలా ప్రొద్దు పోవునను కారణముచేత మేము కొంత దూరము మాత్రమే పోయి రాత్రియందు చంద్రుని కాంతులను గూడ క్రిందుబరుచుచున్నటువంటి విద్యుద్దీపపు వింత కాంతులతో, దూరముగానుండి చూచుమాకు వినువీధినుండు నక్షత్రములవలె తళ తళ మెఱయుచు, సర్వశోభలకు నిలయమైన దేవేంద్రుని పట్టణమును కూడ మించునటువంటి సౌందర్య రుచులతో, భూలోక స్వర్గమా! యని చూపరులకు భ్రాంతిని కల్గించుచు, చూచుకొలది యింకను చూడవలయుననుకోరికను గల్గించునదియు నైన నాగార్జునసాగరు పురవైభవమును చూచితిమి. తర్వాత మాచెర్లకు తిరిగి వచ్చితిమి.

రాత్రి మా భోజనములైన తర్వాత నేను, మఱియు కొంతమంది విద్యార్థులు కలసి ఫాదర్ యొక్క అనుమతినిబడసి, అచట పూర్వము బాల చంద్రుని తండ్రియైన బ్రహ్మనాయుడు కట్టించిన చెన్నకేశవస్వామి దేవాలయమును జూడబోయి తిమి. అచటికి వెళ్ళి, స్వామిదర్శనము చేసికొని, తీర్థప్రాసాదములను గైకొని మరలి మా బసకు చేరుకొని నిద్రపోయితిమి.

మఱుసటి దినము తెల్లవారుజాముననే మేల్కాంచి కాలకృత్యములను దీర్చుకొని, స్నానాదులను ముగించుకొని, అల్పాహారము నారగించి, ఉదయము 7-30 గంటలకు నాగార్జునసాగరు చూడపోయితిమి. దారిలో "కారంపూడి"కి దారి యను బోర్డును చూచినపుడు బాలచంద్రుడు, ఆతని సాహసకృత్యములు, నాయకురాలు నాగమ్మ, ఆమె దుశ్చర్యలు నా స్మృతిపథములో మెదలినవి. తర్వాత మేము నాగార్జునసాగరు ఆనకట్ట కుడి కాలువకుచేయు సొరంగమార్గము (Right canal tunnel) వద్దకు వెళ్ళితిమి. అచటికి చేరునప్పటికి ఉదయము 9 గం. లైనది. అచట కుడికాలువకు సంబంధించిన నిర్మాణపటములను, అచటి పనిచేయు మనుష్యుల సంఖ్య మొదలగు వివరములను తెలిసి కొంటిమి. వానిలో కొన్నింటిని నేనీదిగువ పేర్కొను చున్నాను.

## NAGARJUNA SAGAR DAM

| Labourers | Right canal | Left canal |
|---|---|---|
| Technical | 550 | 400 |
| Administrative | 700 | 500 |
| Skilled workers | 4,000 | 2,500 |
| Unskilled workers | 40,000 | 30,000 |

| Quantity of Excavation | R. canal | L. canal |
|---|---|---|
| Rock excavation | 285 M.cft | 170 M.cft. |
| Earth work excavation | 2,930 ,, | 1,536 ,, |
| Earth work in embank etc. | 818 ,, | 975 ,, |

### DAILY REQUIREMENTS OF MAN POWER

| | |
|---|---|
| Technical | 350 |
| Administrative | 450 |
| Skilled | 4,000 |
| Unskilled | 40,000 |

ఇచట మా కొఱకు ఒక యింజనీరు ముందుగనే వేచియుండిరి. వారు తమ జీపుకారులో మా బస్సుకు ముందుగా మార్గదర్శకత్వము వహించు చుండ మే మచటినుండి నాగార్జునకొండ ప్రాంతమునకు పోయితిమి. దారివెంట అచటి కొండ నెమలులు మా కానందమును గల్గించినవి. మార్గ మధ్యములో మేము "Archaelogical Survey of India" అను ప్రాంతము సందర్శించితిమి. అచట అచట ఆప్రాంతపు త్రవ్వకములో బయల్పడిన పురాతన వస్తువులన్నింటిని సేకరించి ఒక

ప్రదర్శనశాలలో భద్రపఱచినారు. మేము వానినన్నింటిని జాగ్రత్తగా పరిశీలించితిమి. మేము చూచిన వస్తువులను గొన్నింటిని ఉదాహరణముగా యిచట వ్రాయుచున్నాను.

అచట భద్రపరచిన వాటిలో Neolithic tools, Neolithic grave maps, Megalithic Pottery, Buddha Statues, Buddha's foot prints, Kubera deity, Virangana statue, some large food storage pots, the skeletons of Asvamedha Horse in map, some beads, crucibles, seals, Hand axes. మొదలగు వస్తువులు సుప్రసిద్ధములైనవి. ఆనాటి ప్రజలు ధరించుకొను కొన్ని బంగారు శరీర ఆభరణములను జూపెట్టినారు. వీని నాధారముగా తీసుకొని ఆనాటి ప్రజల సాంఘిక వ్యవహారములను వూహింపవచ్చును. అచట మరికొన్ని శిధిలప్రాంతములను దర్శించి, అచటనుండి సరిక్రొత్తగా నిర్మించుచున్న "వస్తు ప్రదర్శనశాలను" చూచితిమి. దానికి వెనుక భాగమున అగాధమైన లోయవలె గాన్పించు, దిగుటకు మెట్లుగల "Reservoir"ను చూచితిమి. దానిలోతు + 590.00 అడుగులు అచటనుండి "పునర్నిర్మిత స్నానఘట్టమ"ను ప్రాంతము చేరుకొంటిమి. దీనికాపేరెందులకు వచ్చినదనగా, త్రవ్వకములలో కృష్ణానది ఒడ్డున శిధిలావస్థలో బయల్పడిన యిటువంటి ఘట్టములను భారత ప్రభుత్వము వారదేవిధముగా, అనువైన స్థలములో యిటుకలతో నిర్మించి వానికాపేరు పెట్టినారు. ఈవిధముగనే అచటగల మఱికొన్ని పునర్నిర్మిత ప్రదేశములలో "పునర్నిర్మిత మహాస్తూపము" పునర్నిర్మిత అశ్వమేధ యాగశాల" (అవ బృధ స్నానఘట్టము) మొదలగు వానిని చూచితిమి. అచటనే ఒకచోట తథాగతుని, నిలువుగా నున్న, నిండైన పాలరాయి శిలావిగ్రహమును చూచితిమి. దానియందు బుద్ధభగవానుడు అర్ధని నిమీలిత లోచనుడై, శాంత శమ దమాది గుణములతో, మోమున కారుణ్యముట్టిపడుచుండ తన దివ్య సందేశమును లోకమునకందజేయుచున్నాడా యని తోచునట్లుండెను. అచటికి మఱి కొంతదూరములోనున్న వేఱొక "వస్తు ప్రదర్శనశాలకు వెళ్ళితిమి. అందు పలురకములైన బుద్ధవిగ్రహములు, శిలాశాసనములు, బుద్ధుని జీవిత చరిత్రమునకు సంబంధించిన శిలా ప్రతిమలు మొదలగు వాని నెన్నింటినో సేకరించి భద్రముగా నుంచినారు. అచట శిలా ఫలకముల యాదిభాష (inscription) ప్రాకృతము (prakrit) అక్షరములు (characters) మాత్రము (Brahmi). అచట పలువిధములైన జాతక శిలాఫలకములుగలవు. బుద్ధభగవానుని జీవితములోని వివిధఘట్టములకు సంబంధించిన విషయములను, ప్రాచీన మహా శిల్పులచే వివిధభంగిమలలో చిత్రించిన శిలాపలకలు గలవు. ఉదాహరణమున కొకచోట బుద్ధభగవానుడు తన సర్వస్వమును త్యజించి (the great renunciation) చివరకు దుస్తులను, ఆభరణములనుకూడ తీసి, తన రథసారధికి యిచ్చునటువంటి ఘట్టము, అచటనే అతడు తన అందమైన, కోమలములైన శిరోజములను కత్తితో కత్తిరించి ఆకసమువైపు విసరివైచినపుడు, ఆ పవిత్రశిరోజముల నొక్కదానినైన క్రింద పడనీయక దేవలోకము నుండి దేవతలు దిగివచ్చి బంగారుపళ్లెములో వానిని పెట్టుకొనిపోవు దృశ్యము, వేఱొకచోట సూతుడు తిరిగి నగరమునకు వచ్చి శుద్ధోదన మహారాజుకు, బుద్ధుని పలాయనముగూర్చి చెప్పునపుడు, అతడు యింక నేను ఈ కర్ణకఠోరములైన పలుకుల ములుకులు వినచాలనని, శోకహృదయుడై ఒకచేతితో చెవులమూసుకొని, ముఖమటు ప్రక్కకు ద్రిప్పి, మఱియొక చేతితో యింక నాకు చెప్పవలదని అతనిని వారించుచుండు దృశ్యము, దానిలోనే బుద్ధునిభార్యయైన యశోధరాదేవి యెనలేని శోకముతో, కంపితహృదయయై, విహ్వలచిత్తయై దీనవదనముతో బుద్ధుడు పయనించిన గుఱ్ఱముతో "నీవుకూడ స్వామిద్రోహ మొనరించితివా" యని పలుకుచున్నదా అన్నటుల, ఆమె నుపశమింప

జేయుటకు అంతఃపుర కాంతల బాధలను చిత్రించిన చిత్రములను, అటువంటివే మఱికొన్ని చిత్రములను చూచునపుడు, ఆ సజీవ చిత్రములతో బుద్ధుని జీవితచరిత్ర మన కండ్లముందు ప్రత్యక్షమయ్యినటులుండును. చివరకు బుద్ధుని నిర్యాణమును గూర్చిన శిల్ప చిత్రముకూడ గలదు. ఈప్రదర్శనశాలను 1941 వ సంవత్సరములో నిర్మించినారట. 1954 నుంచి క్రమముగా పురాతన వస్తుసేకరణ మొదలిడినారట.

తర్వాత మేమచటినుండి బయలుదేరి నాగార్జున సాగరు ఆనకట్టను జూడపోయితిమి. అచటికి పోయి ఆంధ్రప్రదేశమున కన్నదాత, భారతదేశపు భాగ్యలక్ష్మి, సాంకేతిక నిపుణుల ప్రజ్ఞా ప్రాభవములకు వఱిపిడిరాయి యైనటువంటి నాగార్జున సాగరు ఆనకట్టను తిలకించితిమి. ఆరోజు శెలవుగావున పనిచేయుకూలీలను గాంచబడయమైతిమి. అచటినుండి క్రొత్తగా కృష్ణానదిపై నిర్మించిన బస్సువంతెనమీదుగా ఆవలగట్టును జేరుకొంటిమి. అచట నాగార్జునసాగరుయొక్క "Model Dam" (ఆనకట్ట ప్రతిరూపము)ను చూచి, అచటికి చేరువనే యున్నదియు, ప్రధానమంత్రి శ్రీ జవహరులాల్ నెహ్రూగారిచే ఆనకట్టకు శంఖుస్థాపన చేయు సందర్భములో నిర్మించబడినదియు నైన "పైలాన్ (pylon)" యను పేరుగల స్థూపమును దర్శించితిమి. దానిపైన 1955 వ సంవత్సరము డిశంబరు 19వ తారీఖున శ్రీ నెహ్రూగారు శంఖుస్థాపనచేసినట్లు శిలాఫలకముగలదు. అచటకు సమీపములోనున్న "View Point" అను స్థలమును చేరితిమి. అది ఆనకట్టకు చాలా దగ్గరగాయుండుటచేత, మనకు ఆనకట్ట బాగుగా కనుపించును. అచటనే ఒకగదిలో ఆనకట్టకు సంబంధించిన చిత్రపటములను (plans), ఆనకట్ట పూర్తి స్వరూపమును చూపు పటములు గలవు. ఈ విధము మేమతిస్వల్ప వ్యవధిలోనే వీలైనన్ని ఎక్కువస్థలముల గాంచితిమి. అన్ని చూచినప్పటికి మధ్యాహ్నము 2-30 గం॥ లైనది. అపుడు మా నిర్ణీత బసకువచ్చి భోంచేసినాము. మా అన్నమునకేర్పాట్లు అచటి సూపరెండెంటు ఇంజనీరుగారైన శ్రీ చలపతిరావుగారు యేర్పాటుచేసి యున్నందున వంటలు చాలా రుచికరముగా యున్నవి. అందులకు వారెంతో అభినందనీయులు. భోంచేసిన తర్వాత వారివెంట "Lake view" అనుప్రాంతమునకు వెళ్ళితిమి. అచటికి నీరు నిలువయుండు సరస్సు చాలా అందముగా నగుపించును. తర్వాత వారివద్ద శెలవుగైకొని మా తిరుగు ప్రయాణమును 4-45 గం॥ మొదలుపెట్టినాము.

తిరుగు ప్రయాణము చాలా హాయిగా ఉన్నది. ఆరోజు సంక్రాంతి పండుగగావున ఒక గ్రామము వద్ద ప్రజలు గుంపులుగూడి కోడిపందెము లాడుచు గన్పట్టినపుడు, గురిజాల యను గ్రామము పేరు జదివినపుడు నా స్మృతిపథములో బ్రహ్మనాయుడు, నాయకురాలు, వారికోడి పందెములు మొదలగు విషయములు సినిమారీళ్ళవలె మెదలినవి. సూర్యభగవానుడు మమ్ములను సాగనంపుటకై వెంట కొంతదూరము ప్రయాణించి మమ్ము వీడలేక వీడిపోవు నతిథివలె పశ్చిమాద్రి నస్తమించాడు. గడ్డిమోపు నెత్తినుంచుకొని, కడునాయాసముతో నడుగులు వేయుచు గృహోన్ముఖులై వచ్చుచున్న పల్లెపడుచులు, ఆలమందలు ఎదురుపడినారు. రాత్రి 10-30 గం॥ మేము తిరిగి హాస్టలుకు చేరుకొంటిమి.

చివరగా వ్రాయడమేమనగా మేము మా యాత్ర యందొకచోట, కొండపైభాగమున, చదునుగా వుండు ప్రాంతములో, నాగార్జున కొండకు వెళ్లు మార్గములో విమానాశ్రయమునకై విశాలమైన బయలుప్రాంతమును సేకరించినారు. అచట విమానములు దిగుట కవకాశములు గలవు.

ఇటువంటి సకల రవాణా సౌకర్యములు, నివాసయోగ్యములైన చక్కని వసతిగృహములు,

ఆరోగ్యవంతమైన వాతావరణము, అన్నపాన సదుపాయములను, గల్గిన, నాగార్జున సాగరు, అనతికాలములోనే గొప్ప పురోభివృద్ధిని సాధించి భారతదేశములోని నగరముల కన్నింటికి తలమాణిక్యమై, సకల కళలకు, విద్యాసంపదలకు నిలయమై, తన యశః కాంతులను ప్రపంచపు నలుమూలల విస్తరింపజేసి, పూర్వపు ఔన్నత్యమునకన్న వేయిరెట్లతో శోభించగలదని ఆశించుచున్నాను. అందులకు భగవంతుడు సర్వవిధముల తోడ్పడవలయునునని ప్రార్థించుచు నా యీ వ్యాసమును ముగించుచున్నాను.

—: శుభం :—



ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

# వివేకానందుడు - జీవితవిశేషములు

కె. రామచంద్రారెడ్డి,
II B. Sc. (C. B. Z.)

ప్రపంచ ప్రజాకోటికి జ్ఞానభిక్షను ప్రసాదించి భారతీయ మహాపురుషులలో అగ్రశ్రేణికి చెందిన వాడు స్వామి వివేకానంద. స్వామి వివేకానంద శతజయంత్యుత్సవములు నేడు దేశదేశములలో జరుగుచున్నవి. ఈ మహనీయుడు జన్మించి నేటికి పూర్తిగా ఒక శతాబ్దమైనది. ఇట్టి సమయమందతని జీవితవిశేషములు తెలిసికొనుట యెంతేని యావశ్యకము.

శ్రీ వివేకానందస్వామి కలకత్తాలోని కాయస్థ క్షత్రియ కుటుంబములో, 1863 వ సంవత్సరం, జనవరి 12 వ తేదీనాడు జన్మించెను. ఈయన అసలు పేరు నరేంద్రనాథ్ దత్తు. తల్లి పేరు భువనేశ్వరీదేవి. దైవభక్తి సంపన్నురాలు. ఆయన తండ్రి విశ్వనాథుడు, ప్రముఖ న్యాయవాది, నుదారస్వభావుడు. భువనేశ్వరీదేవి తన కుమారునకు బాల్యమునందునే, భారత రామాయణాది గాథలను వినిపించడమువలన అతనిలో దైవభక్తి బీజములు నాటినది. దానిఫలితముగా బాల్యమునుండి నరేంద్రునకు దైవధ్యానమలవడినది. "పూవు పుట్టగనే పరిమళించును గదా!" యన్నట్లు బాల్యమునందునే ఆయనయందు తత్వ జిజ్ఞాస పొడసూపినది. ఆరవ ఏడు రాగానే నరేంద్రునకు తలిదండ్రులు అక్షరాభ్యాసముచేసి స్కూలులో ప్రవేశపెట్టిరి. స్కూలులో చేరిన కొద్దికాలమునకే యాతడు తన శ్రద్ధాసక్తులచే బాగుగా విద్య నభ్యసించెను.

కొంతకాలము తరువాత నరేంద్రుని తండ్రి తన కుటుంబమును కలకత్తానుండి రాయపూరునకు మరలించెను. రాయపూర్‌నున్న సమయమందు నరేంద్రుడు వ్యాయామ శిక్షణపట్ల చాల శ్రద్ధ చూపెను. అందువలననే ఆయనకు బుద్ధిబలముతో పాటు దేహబలముకూడ సమానముగా వృద్ధిచెందినది. తరువాత కొన్ని సంవత్సరములకు వారు తిరిగి కలకత్తా చేరుకొనడము, అచ్చట నరేంద్రుడు ప్రవేశపరీక్షలో నుత్తీర్ణుడై కళాశాలలో చేరడము జరిగినది. అప్పటికి నరేంద్రుని వయసు పదహారు సంవత్సరములు. కళాశాలలో చేరిన తరువాత నరేంద్రుడు కేవలము పాఠ్యపుస్తకములనే గాక యనేక విజ్ఞానదాయకమైన విషయములను తెలిసికొనగలిగెను. వివిధరకములైన, ఆర్థిక, రాజకీయ, సాంఘిక, ఆధ్యాత్మికాది విషయములకు సంబం

ధించిన పెక్కు పుస్తకముల నాసక్తితో చదవడమువలన, చిన్నవయస్సునందే ఆయనకు ఆంగ్లభాష, ప్రపంచచరిత్ర మంచినీటిప్రాయమైనవి. ఇతనియందలి నాంగ్లభాషా ప్రావీణ్యమున కిదియే కారణమని చెప్పవచ్చును.

నరేంద్రునకు యుక్తవయసువచ్చినది. పలువురు యాతని మేధాశక్తిని, గుణగణములను కొనియాడుచుండిరి. ఈ సమయమున తలిదండ్రులాతని వివాహము చేసుకొనుటకై ప్రోత్సహించిరి. కాని నరేంద్రుడందుల కంగీకరించలేదు. అతని దృష్టి ఎల్లప్పుడు దైవముపైననే కేంద్రీకృతమై యుండెడిది. భగవానుని సందర్శనమే యాతని ప్రగాఢ వాంఛ. ఈ కారణముచే యాతడు సన్యసించి, బ్రహ్మసమాజములో చేరెను. బ్రహ్మసమాజములో నాతడు, అచ్చటి కార్యకలాపములలో పాల్గొనుచుండెను. కాని యది, నాతని లక్ష్యసాధనకు తోడ్పడదని గ్రహించి, తన ఆశయమును సిద్ధింపజేసుకొనుటకై పరిపరివిధముల కృషియొనర్చుచుండెను. నరేంద్రు డీవిధముగా దైవసందర్శనమునకై తహతహలాడుచున్న సందర్భముననే రామకృష్ణ పరమహంస ప్రజ్ఞా ప్రభావములను గురించి తెలసికొను సదవకాశ మతనికి లభించినది. వెంటనే రామకృష్ణ సందర్శనమునకై దక్షిణేశ్వరము వెళ్ళెను.

"మానవ పరిగర్భితభావదర్శనము ముఖము" (The face is the index of the mind) అన్నట్లు, నరేంద్రునిచూడగానే, రామకృష్ణుడు, ఆతని పరిగర్భితభావములను గ్రహించినవాడై, పట్టరాని సంతోషముతో పులకితుడాయెను. ఈ తొలి దర్శనముతోడనే ఆ గురుశిష్యులమధ్య సెడతెగని సంబంధము లేర్పడెను. కొన్నాళ్ళ తరువాత నరేంద్రుడు, రామకృష్ణుని రెండు మూడు పర్యాయములు సందర్శించెను. ఆయన దర్శనసందర్భములందు చూచిన సంఘటనలవలన రామకృష్ణుడు దివ్యపురుషుడన్న నమ్మకము నరేంద్రునకు కలిగి, తాను ఆయనకు శిష్యుడాయెను. రామకృష్ణుడు తన శిష్యులందరిలోను, నరేంద్రునిపట్ల మిక్కుటమైన యభిమానమును చూపుచుండెను. ఇదియేకాక, నీ గురు శిష్యులిద్దరు యొకరినొకరు పరీక్షించుకొన్న సయయములు లేకపోలేదు. దీనివలన వారి గురు శిష్యసంబంధము విడదీయరాని దైనది.

అట్లు నరేంద్రునకు రామకృష్ణునిపై అమితమైన గౌరవాభిమానము లేర్పడినవి. ఈవిధముగా ఆధ్యాత్మికరంగ మందు రామకృష్ణునివద్ద శిష్యరికము నెరపుచునే 1884 వ సం॥న నరేంద్రుడు బి.ఏ. పరీక్షయందుత్తీర్ణు డాయెను. ఆ సమయముననే నరేంద్రుని తండ్రి స్వర్గస్థుడాయెను. దీని కారణముగా కుటుంబమం దనేక విధములైన ఆర్థిక చిక్కు లేర్పడెను. ఇట్టి క్లిష్టపరిస్థితుల నెదుర్కొనుచునే ఆయన న్యాయశాస్త్ర మభ్యసించెను. తరువాత కొంతకాలమునకు (1886) తన గురువైన రామకృష్ణ పరమహంస పరమపదించెను. ఈసంఘటన నరేంద్రునకు తీరని విచారము కలిగించెను. దీనితో నరేంద్రుని జీవితమందొక క్రొత్తశక మారంభమాయెను.

రామకృష్ణుని నిర్యాణానంతరము, నరేంద్రునకు భారతదేశమందలి వివిధప్రాంతములను సందర్శించి ప్రజల స్థితిగతులను తెలిసికొనవలయునను కుతూహలము కలిగెను. కాలినడకతో నాతడు ఆసేతు హిమాచల ప్రాంతములన్నింటిని సందర్శించి, దేశములో నధిక సంఖ్యాకులు తినతిండి, కట్టుబట్ట, నిలువనీడ లేక నానాయాతనలు పడుచున్నారని తెలిసికొనెను. దారిద్ర్యముచే పరితపించు నిర్భాగ్యులకు మతబోధనవల్ల ప్రయోజనము లేదని రామకృష్ణ పరమహంస చెప్పిన అమృతవాక్యము లాతని చెవులలో మారుమ్రోగెను. భారతీయుల సముద్ధరణమే తన ప్రస్తుత కర్తవ్యమని గమనించినవాడై నరేంద్రుడు, పశ్చిమరాజ్యములలో పర్యటించి అక్కడ ధనమును సేకరించి తన సోదరభారతీయుల నుద్ధరించుటకు యత్నించవలయునని సంకల్పించెను.

నరేంద్రుని యుపన్యాసములు భారతదేశమందలి ప్రజానీకమును విశేషముగా ఆకర్షించినవి. భారతదేశపు ఆధ్యాత్మిక దివ్యసందేశమును పాశ్చాత్యుల కందజేయడానికి నరేంద్రుడు నిశ్చయించుకొన్నాడన్న సంగతి తెలియగానే భారతమందలి ప్రజానీకము ఆయనకు సహాయమొనర్చుటకై ముందుకువచ్చిరి. నరేంద్రుని ప్రజ్ఞా ప్రభావములను గ్రహించిన యనేకమంది మిత్రులు ఆతని విదేశ పర్యటనకు కావలిసిన సదుపాయములను కల్పించుటతో 1893వ సం॥ మే 31 వ తేదీన నరేంద్రుడు వివేకానందుడుగా విదేశములకు బయలుదేరెను.

అమెరికా యందలి చికాగో నగరమందు జరుగనున్న విశ్వమత మహాసభకు, భారతదేశ ప్రతినిధిగా ప్రసంగించుటకై నాతడు చికాగో నగరము చేరెను. తొలుత వివేకానందుడు యనేక కష్టములకు గురియాయెను. అదృష్టవశాత్తు వివేకానందునకు అమెరికాలో మిస్. శాన్ బరన్ అను నామెతో పరిచయమేర్పడెను. ఈమె సహాయమువనే వివేకానందునకు విశ్వమత మహాసభలో పాల్గొనుటకు అవకాశ మేర్పడినది. ఆ మహాసభయందలి వివేకానందుని గంభీరోపన్యాసము విని, విదేశీయులందరు నాతని యూహాతీతమైన ప్రజ్ఞావిశేషములను పలువిధముల కొనియాడిరి. దీనిచే నాతని పేరు విదేశములలోని పలుప్రాంతములలో మారుమ్రోగెను. తరువాత వివేకానందుడు పలుదేశములను సందర్శించి, తన దివ్య సందేశములను పలువురకు వినిపించి, యెంతయో డబ్బు ప్రోగుచేసెను. దీనిచే తన మాతృదేశమందనేక సేవాసంస్థలు నెలకొల్పవలయుననునదే నాతని ఆశయము. ఇట్లు భారతీయ తత్వశాస్త్రమును, హిందూమత తత్వమును, తన నుపన్యాసములచే పాశ్చాత్య ప్రపంచమునకు వినిపించిన మొదటి వ్యక్తి వివేకానందుడు.

ఈ విధముగా విదేశ పర్యటనను ముగించుకొని మాతృదేశమునకు తిరిగి వచ్చిన తరువాత వివేకానందుడు భారతదేశ సేవకై తన గురువుపేర "శ్రీ రామకృష్ణ సేవాసంఘము"ను నెలకొల్పెను. విశ్వమానవ కల్యాణము కొరకై రామకృష్ణ పరమహంస పేర్కొన్న ధర్మసూత్రములను వ్యాపింపచేయడము, వాటి ఆచరణలో నితరులకు తోడ్పడడము దీని ముఖ్యలక్షణము. వివేకానందుని తీవ్ర కృషిచే యీ సంఘములు, భారతదేశమందే కాక, విదేశములలోను స్థాపింపబడి, నాటినుండి దిన దినాభివృద్ధి చెందసాగినవి. ఆనాడు స్వామి వివేకానంద నెలకొల్పిన ఈ సంస్థలు నేడు ప్రపంచ ప్రఖ్యాత సంస్థలుగా శాశ్వత పేరు ప్రతిష్ఠల నార్జించుకొని గణనీయమైన సేవ చేయుచున్నవనుటలో నతిశయోక్తి లేదు. ఆయన కేవలము జ్ఞానయోగి మాత్రమే కాక కర్మయోగి యనుట కిది చక్కటి నిదర్శనము.

తన సుఖ, సౌఖ్యములను కలలోనైనా కాంక్షించక తన విజ్ఞాన, వైజ్ఞానములను, ఒక్కమాటలో తన సర్వమును మాతృదేశ సౌఖ్యమునకు, విశ్వమానవ కళ్యాణమునకు ధారవోసినవాడు స్వామి వివేకానందుడు. నలుబది సంవత్సరములైనా నిండకమునుపే, 1902 వ సం॥న జూలై 4 వ తేదీన పరమపదించెను. అయినా "కాకిగా కలకాలం జీవించే బదులు, హంసగా ఆరునెలలు బ్రతికితే చాలు" నన్న లోకోక్తి జ్ఞప్తికి తెస్తుంది ఈ మహాపురుషుని జీవితము. ఆయన భౌతికదేహము పంచభూతములతో కలసిపోయినను, ఆయన దివ్యసందేశములు మానవాళి కెల్లప్పుడూ నుత్తేజమును కలిగించుచునే యుండును. ఇట్టి మహాపురుషుని స్మృతి కివే మా నివాళులు.

1963

# कर्मवीर

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA

डी० हनुमन्तराव, P.U.C. (M.P.S.)

1963

जो अपना काम खुद करता जाता
सब लोगों की सेवा करता
अच्छे गुणों से प्रपूरित होता
वह कर्मवीर जग में कहलाता ॥

जो सत्य पथों पर चलता रहता
शांति दया को भूल न पाता
क्षमा गुणों से पूरित होता
वह कर्मवीर जग में कहलाता ॥

कल का काम जो आज ही करता
और आज का काम अभी ही करता
कभी समय को वृथा न करता
वह कर्मवीर कहलाता जग में ॥

जो अपने सुख को ख्याल न करता
औरों के काम करता रहता
जो ठीक समय पर करता रहता
वह कर्मवीर जग में कहलाता ॥

जो मातृ-भूमि की सेवा करता
जो मानवता की पूजा करता
स्थिर कर्तव्य को भूल न पाता
वह कर्मवीर जग में कहलाता ॥

# मुरझाया फूल

**के. सुलैमान**, (पी. यू. सी.) 'विशारद'

एक दिन मुरझाये फूल के पास था खडा,
सुनकर गुन गुनाना तरफ उस की मैं मुडा;
तो गीत विषाद उस का मुझे सुनाई पडा,
सुन ने गीत दिल मेरा गया था खडा ॥

पास मेरे खडे तुम को क्या मिला ?
अब नहीं हूँ फूल वह मैं खिला,
अरुण की मृदु किरणों ने मुझे जगाया,
वायु ने कोमल हाथों से अपने झुलाया ॥

देख प्रेम उन का फूल न समाया,
इसलिए अब यह दुर्भाग्य पाया,
देख कोमल यौवन आया भ्रमर मेरे पास
मधुर मकरंद पी बुझायी अपनी प्यास ॥

जीवन के मैं खो चुका उजियाले ।
क्रूर काल ने ही मुझे मुरझा दिया;
बुझ गया है अब मेरे आनंद का दिया ।
"क्या हुआ" कह आतृत से बैठा मैं पूछ ;

नीरव पल्लव से मुस्काया कुछ
फिर भी प्रसन्नता मुख पर थी कुछ
हाय ! इतना तू नहीं समझ पाता
रस लोलुप को कौन है नहीं पहचानता ॥

देने भ्रमर को है क्या अब मेरे पास,
अब बुझा नहीं सकता वायु की अमंद आस,
नहीं पास मेरे रुप, रस, आनंद के प्याले.
तो अरुण किरण किस से अब खेले ॥

# एक यात्रा के संस्मरण

वि. वेणुगोपाल, (पी. यू. सी.)

आखिर में वह दिवस आ गया जिसकी हम इतने समय से प्रतीज्ञा कर रहे थे। कौन ऐसा विद्यार्थी होगा जिसे परीक्षा समाप्त होने पर ऐसा न लगा हो कि कारागार से अभी ही मुक्त मिली है। फिर हमने तो कितनी ही योजनाएँ बनाई थीं। मित्रों से फिर से विचार हुआ और हम लोग दिल्ली के आकर्षण से न छुट सके। दिल्ली के सामने और ऐतिहासिक स्थानों का मूल्य फीका पड़ गया। बिस्तरे और ट्रंक ठीक होने लगे और हम लोग रात के साढ़े नौ बजे 'अपर इन्डिया' पर सवार होने के लिए रेल्वे स्टेशन पर उपस्थित हुए।

यात्रा केवल रात्री की थी। कुछ सोच-विचार के बाद हमने यह तय किया कि बारी बारी से हम चार लोगों में से दो लोग सोचें और दो लोग सामान की रक्षा करें। एक दो स्टेशन आने तक तो सब ठीक रहा पर उसके पश्चात सामान की रक्षा किसने की यह तो ऊपर वाले जानें। सुबह जब मैं उठा तो सूरज कि किरणों चारों ओर फैली हुई थी और अपने दोस्त खर्राटें ले रहें थे। दिल्ली अब अधिक दूर नहीं थी। सबको जगाकर सामान टीक करना प्रारम्भ कर दिया। दिल्ली में ठहरने की समस्या सामने आएगी इसलिए एक धर्मशाला का पता मालूम करके चले थे। पर वहाँ पहुँचे तो धर्मशाला का तो पता ही न था एक होटल वहाँ खडा था। खैर, एक कमरा २ रु० दिन के हिसाब से मिल गया। उसमें जगह तो इतनी थी कि हम चार मुस्किल से उसमें समा सके। कुछ खा पीकर विश्राम किया और चल पड़े घूमने दिल्ली।

दिल्ली में इतने दर्शन स्थान हैं कि हम लोग यह तय न कर सके कि पहले किधर जायें। होटल पुरानी दिल्ली में थी। इसलिए यही निश्चय हुआ कि पहले लाल किला, जामा मस्जिद और चाँदनी चौक ही देखे जायँ। चाँदनी चौक जाने के लिए ताँगे वाले से बात कर ही रहे थे कि पीछे ट्राम की घंटी सुनाई दी। इसमें अधिक भीड़ होने पर भी हम लोग चढ़ ही गये। ट्राम से उतरकर चाँदनी चौक की सैर की, और चल पड़े लाल किले की तरफ।

लाल किला एक लाल पत्थर का बना किला है। इसके चारों ओर गहरी खाई है। किले के भीतर दर्शनीय स्थानों में 'दिवाने आम' और 'दिवाने खास' मुख्य हैं। इनमें शाहजहाँ तथा मोघल वंश के सम्राट का दरबार होता था। हमने वह स्थान भी देखा जहाँ कोहिनूर जटित 'तख्ते ताऊस' रखा ज़ाता था। फिर हम लोग किले के अन्य दर्शनीय स्थानों को देखते रहे जितमें ब्रिटिश द्वारा अयोजित एक संग्रहालय भी था। इसे देखते समय एक घंटी बजी। क्यों कि समय हो गया था। यद्यपि हमने इसे पूरा न देखा या हमें बाहर निकलना ही पड़ा। उसके सामने बनी हुई जामा मस्जिद दिखाई दी और फिर हम उसी की सीढ़ियों पर चड़ने लगे। यह एशिया की सबसे बड़ी मस्जिद है।

दूसरे दिन प्रातः हो हम लोग चल पड़े नई दिल्ली में बिड़ला बन्धुओं द्वारा बनवाया हुआ प्रसिद्ध लक्ष्मी नारायण मंदिर को देखने। इस मंदिर की जितनी भी प्रशंसा की जाय थोडी है। हिन्दुओं के प्रमुख देवी, देवताओं की यहाँ मूर्तियाँ हैं। मंदिर में बहुत दीवारों पर ऐतिहासिक दृश्य प्रदर्शित किये गये हैं। यज्ञस्थल, नाट्यशाला, उद्यान और जलाशय सभी कुछ यहाँ है। एक स्थान पर एक बड़े हाथी की मूर्ति है। यह मंदिर देखते देखते हम लोग समय और खाने के बारे में ही भूल गये।

अगले दिन सबेरी ही कुतुबमिनार देखने के लिए महरौली की बस पर सवार हुए। मार्ग में बहुत से नगर पड़े। ये सब नई बस्तियाँ हैं। बीच में बहुत से मकबरे और ऐतिहासिक भवनों के ध्वंसावशेष देखें। कुतुबमिनार के पास ही एक लौह स्तम्भ खड़ा है जिस पर जंग का नाम नही था। यह किसी हिन्दु सम्राट द्वारा बनवाया गया है। उसे देखने के पश्चात कुतुबमिनार की कुछ उजेली और कुछ अंधेरी लगभग तीन सौअस्सी सीढ़ियाँ चढ़कर उसकी चोटी पर पहुँचे। वहाँ से नीचे देखने पर ऐसा लगता था कि जैसे हम बादलों की गोद से पृथ्वीतल का अवलोकन कर रहे हो। दस बारह मील दूर स्थित लाल किला और जामा मस्जिद भी स्पष्ट दीख रहे थे। वापस होते होते सायंकाल हो गया। फिर नई दिल्ली का

प्रसिद्ध बाजार कनाट सर्कस देखा। कनाट सर्कस एक बड़ा गोल सा भवन है जिसमें कोई भी सामान खरीदने मिलता है।

एक संसद्-सदस्य महोदय की कृपा से संसद् का अधिवेशन देखने के लिए प्रवेश पत्र हमें मिल गया और इसलिए अगले दिन संसद् भवन पहुँचे। थोडे समय तक तो सदस्यों की बातचीत में कोई आनन्द न आया परन्तु बाद में किसी प्रश्न पर पंडितजी और विरोधी दल के नेता में झड़प हो गई, उस समय काफी आनन्द आया। उसके बाद हमने राष्ट्रपति भवन देखने का प्रवेश पत्र प्राप्त कर लिया और उसे भी घूमने चले। वहाँ के उद्यान बहुत सुन्दर हैं। इन्हीं में पार्टी भी दी जाती है। वापस मार्ग में जंतर मंतर देखा। पहले तो उन टेढ़ी मेढ़ी सीढ़ियों का कुछ रहस्य समझ में नही आया, परन्तु संयोग में उस दिन एक अमरिकी दम्पती भी उसे देखने आये थे उन्हें जन्तर मन्तर के अधीक्षक स्वयं विस्तार के साथ सबकुछ समझा रहे थे। उन्हीं के साथ हमने भी देखा। कि किस प्रकार इन टेढी मेढी देखने वाली सीढ़ियों से सूर्य, चन्द्र और और नक्षत्रों की गति का अनुमान लगाया जाता है।

दिल्ली में शायद हर हफ्ते कोई न कोई राजा या मुख्यमंत्री के दर्शन न होते तो आश्चर्य की बात होती। हमारे दिल्ली आगमन के पाँचवें दिन उस के राष्ट्रपति वहाँ आ रहे थे। उनके स्वागत के लिए जगह जगह स्वागत स्वागत द्वार बताए गये थे और सारे मार्गों पर सजावट की गई थी। उनका स्वागत देखने इंडिया गेट पहुँचे जहाँ हजरों लोग मार्ग के दोनों ओर पंक्तियों में खडे थे। उनका स्वागत देखने के बाद इडिया गेट की छवि देखी। उसके निकट बनी नहर में कुछ देर नौका विहार किया और रात होते होते अपते निवास-स्थान पर वापस आये।

दूसरे दिन हम लोग भारतीय औद्योगिक मेला देखने चल पड़े। यह मेला (F.I.C.C.I.) फ०. ऐ. सी. सी. ए. द्वार नियोजित है। यह १८० एकड़ भूमि पर बना है। इसमें २१ बाहरीय देशों ने भाग दिया है। इसे पूरा खतम करने के लिये हमें ३० मील चलना पडना है। यह मथुरा रोड पर स्थित है और इसके चार द्वार हैं। यह मेला भारत की दूसरी पंचवर्षीय योजना को औद्योगिक प्रगति का हमें चित्र देता है। इसमें भारतीय औद्योग के करीब २०० मंडप हैं। अमरीकी मंडप को हम लोग दूर से ही पहचान सकते हैं क्यों कि सोने की गुम्भों से बना है। इसमें ऐरोकार (Aerocar) सबसे अच्छा प्रदर्शन था। ब्रिटिश मंडप में एक छोटा गेट

हवाई जहाज अहने आप उडता था। इस प्रकार यह मेला सब देशों की औद्योगिक प्रगति दिखाता था। जर्मनी के मंडप में एक शीशे की औरत हमें मनुष्य के बारे में सब कुछ बताती थी।

इस समय तक हम लोग यमुना में नहीं स्नान कर पाये थे औरत ही दिल्ली यूनिवर्सिटी देख पाये थे । ये सब जल्दी देख कर हम लोग तैयार हो गये वापसी यात्रा के लिये। देखा तो पता लगा कि हमारे पास पैसे की कमी थी। थोडे बन्धुओं के लिए उपहार खरीद कर चल पडे स्टेशन। राह में एक दोस्त की जेब किसी से हल्का कर दी और उसे अपनी रुमाल से अलग कर दिया क्यों कि पर्स में केवल वही था। ऐसा कहा जा सकता है कि दिल्ली की यात्रा उतनी असफल नही हुई।

# ग्रामसेवा

टी. चंद्रकलाधरराव, II B. Sc.,

सेवा क्या है ? भारत एक बहुत बडा राष्ट्र है। यह गाँवों का देश है। इन ग्रामों में रहनेवाले लोग खेती पर निर्भर रहते हैं। इनमें से कई लोग अनपढ रहते हैं। देश की उन्नति में ग्रामों का उद्धार होना है। यदि हम देश का उद्धार करना चाहते है, तो हमें गामों को उद्धार करना चहिए, यही ग्रामसेवा है। ग्राम की सेवा ही ग्रामसेवा है।

सेवा की आवश्यकता:- भारत बडा संपन्न राष्ट्र नहीं है। इस का मुख्यकारण ग्रामों के हमेशा पीछा रहना है। ग्राम में शहर में मिलनेवाली सुविधाएँ नहीं होतीं। पढने केलिए पाठशालाएँ नहीं होतीं, पानी आदि निकालने केलिए नल नहीं होते। कहीं कहीं पानी का अभाव भी होता है। ग्रमों में रहनेवालों से अधिकांश लोग किसान होते हैं जो खेती पर निर्भर रहते हैं। ये लोग अनपढ हैं। इसलिए अधिक अन्न उपजाना नहीं जानते। इसी से भारत में अन्न की कमी है। यदि हम पंचवर्षीय योजनाओं के द्वारा देश का उद्धार करना चाहते, और यदि हम अधिक अन्न उपजाने का प्रयत्न करना चाहते, तो हमें उन किसानों को शिक्षा देनी चाहिए। इसलिए उन लोगों की हमारी सेवा की आवश्यकता है।

गरीबी के कारण:-गाँधिजी और विनोबाजी के अनुसार किसान ही समाज और देश की रीढ हैं। जब तक उनका उद्धार नहीं हो सकता, तब तक देश का उद्धार नहीं हो सकता। विनोबाजी के अनुसार राजनीतिक स्वतंत्रता की अपेक्षा आर्थिक स्वतंत्रता की अधिक आवश्यकता है। किसानों को दीन, दुखी और गरीब बनने का मुख्य कारण ग्राम की लक्ष्मी का शहरों की तरफ भागना है। पशु और जमीन की पैदावार ही सच्ची लक्ष्मी है। ग्रमीणलोग बाजार, शादी-ब्याह में साहूकार और व्यसन में बहुत खर्च करते हैं। फलस्वरुप वे गरीब लोग बनते हैं। अत: हमें उन्हें ठीक सलाह देनी है।

सेवा के प्रयत्न:- देहात में प्रेम होता है; भाईचारा होता है। शहर में स्वार्थ और लोभ है। वहाँ केवल धन है; भोग है।

किन्तु सच्ची लक्ष्मी ग्राम में ही होती है। देहात को गोकुल की तरह होना चाहिए। हमारी सर्कार इस दीन स्थिति को हटाने केलिए भर सक कोशिश कर रही है। उसने प्रथम पंचवर्षीय योजना में खेती को प्रधानता दी है। द्वितीय और तृतीय योजनाओं में वह भगीरथ प्रयत्न कर रही है। किन्तु ग्रामीणों को भी अपने ग्राम के प्रति भक्ति होनी चाहिए। जब तक यह नहीं होती, तब तक सर्कार के सब प्रयत्न बेकार हैं। सभी ग्रमीणों को अपने ही पर निर्भर रहने की आदत सीखने की आवश्यकता है। तब बहुत आसानी से ग्रामों का उद्धार हो सकता है।

नवयुवकों का कर्तव्य:- सभी नवयुवकों को अपने देशके प्रति भक्ति होनी चाहिए। अत: उनको अपनी पढाई खतम करने के बाद देहातों की तरफ जा कर, वहाँ के लोगों को पढाना चाहिए। यदि वे अनपढ ही रहते, तो यह लज्जाजनक विषय है। हम सब भाई हैं। विद्यामाता की प्रसन्नता केवल हम में ही रखना स्वार्थपरता है। अगर हम उनको अच्छी शिक्षा देते हैं, तब वे भी विज्ञान आदि विषयों में प्रतिभा दिखा सकते हैं। मेरी यह बात सुन कर कुछ लोग हँस रहे हैं। फिर भी यह याद रखना है कि मेरी बात असत्य नहीं होगी। हमें उन्हें सुशिक्षित करके देखना है। तब वे लोग हमारे शहरवालों से भी बढ सकते हैं।

ग्रामीणों का कर्तव्य:- सभी ग्रमीणों को "यह मेरा ग्राम है" समझना चाहिए। "हमारी उन्नति केवल हम पर निर्भर है। वह हमारे हाथों में ही है"—ऐसा समझना है। अपनी उन्नति का भार केवल दूसरों पर लादना लज्जाजनक है। जब सर्कार किसी प्रयत्न करने की सोच रही है, तब ग्रामीणों को अपना हृदयपूर्वक सहयोग देना चाहिए। उनका आगे आ कर सर्कार को रास्ता दिखाना चहिए। तब ग्राम की उन्नती जल्दी होगी।

पक्षों के प्रभाव:- यह सच है कि ग्रामों में विविध पक्ष होते हैं। जहाँ प्रजाराज्य होता है, वहाँ पक्ष जरुर रहते हैं। इन पक्षवालों से मैं एक बात कहना चाहता हूँ। यह याद रखना चाहिए कि हम सब मानव हैं। हम सब एक हैं। हमारे अभिप्रायभेदों के कारण हम ऐसे पक्षवाले हुए। तब एक ग्रामीण को दूसरे ग्रामीण से व्यवहार करना आसान है।

निष्कर्ष:- ग्रामीणों को अच्छी आदतों को सीखना चाहिए। हर बात में झगडा करने की आदत छोड देनी चाहिए। सहयोग की संस्था की स्थापना करनी चाहिए। अपने कामों को करते समय उसकी अच्छइयों और बुराइयों के बारे में एक बार सोचना चाहिए। तब झगडे नहीं होंगे। ग्राम की उन्नति अवश्य होती है।

जब कोई भी ग्रामीण यह समझता है कि "हम सब भाई भाई हैं" तब ग्रामसेवा जरूर हो सकती। उनकी सेवा वे ही कर सकते। सर्कार का उत्तरदायित्व घट जाता है।

# प० सूर्यकान्त त्रिपाठी 'निराला'

घनश्यामदास, B. Com., (Final)

'निराला' का नाम वाणी पर आते ही एक एसा व्यक्तित्व सामने आता है जिसने विरोधों और संघर्षों में ही अपने जीवनकी सार्थकता समझी, आदर्श और स्वाभिमानकी वेदी पर अपनी आहुति प्रदान की।

१५ अक्तूबर, १९६१ को उनके निधन से हिन्दी काव्यका एक स्तम्भ टूट गया। १८९६ में बंगालमें मेदिनीपुर जिले के महिषादल नामक स्थान में वसँत पंचमी को उनका जन्म हुआ था। वे उत्तर प्रदेशके उन्नाव जिलेके गढाकोला गाँव के निवासी थे। उनका आरम्भ का नाम सूर्य कुमार था। वे बचपन से ही सहनशील थे। बंगाला के अतिरिक्त संस्कृत तथा अंग्रेजी की जो स्कूली शिक्षा प्राप्त हुई वह संक्षिप्त थी। वे कसरत तथा कुस्ती के बड़े शौकीन थे।

निरालाजी को आरम्भ से ही आर्थिक कठिनाइयों का सामना करना पड़ा। आरम्भ में 'समन्वय' पत्रिकाके संपादक बने। उसके बाद उन्होंने 'मतवाला' को सँभाला और अपना उपनाम 'निराला' रखा। प्रेमचन्द, प्रसाद, पन्त, महादेवी वर्मा-आदि से उनकी धनिष्ठता रही। उनका साहित्यिक जीवन १९२० ई. से शुरु हुआ। कलकत्ता, लखनऊ और गढाकोला तथा प्रयाग (अन्त समय तक) उनके साधना स्थल रहे। निरालाजी को इस क्षेत्र में भी काफी संघर्ष करना पड़ा।

निरालाजी निर्भीक, स्पष्टवादी एवं उद्दंड प्रकृतिके थे। वे सदैव कृत्रिम शिष्टाचार के विरोधी रहे। महात्मा गांधी के प्रति निर्भीकता पूर्वक प्रकटकिये गये उनके ये शब्द अविस्मरणीय हैं "मैं हिंदी साहित्य सम्मेलनके

सभापति महात्मा गाँधीजी से मिलने आया हूँ, राजनीतिक नेतासे नहीं।" निरालाजी को यह असह्य था कि, कोई उनकी बात टाल दे। चाहे फिर जल पान की ही क्यों न हो।

निरालाजी हठी और सनकी भी बहुत थे। एक बार उन्हें किसी कारणवश अंग्रेजी में ही सम्भाषण आदि की सनक सवार हुई। एक वर्ष तक सिवाय अंग्रेजी के कोई दूसरा शब्द उन्होंने नहीं बोला।

निरालाजी का साहित्य गद्य तथा पद्य दोनों में ही है। उपन्यास, कहानी, नाटक और निबन्ध भी उन्होंने लिखे। अप्सरा, अलका, निरुपमा, पभवती, कुलीचमार, बिल्लेसुर, बकरिहा आदि उनके उपन्यास हैं। सखी और लिली कहानी संग्रह हैं। प्रबन्ध प्रतिमा, प्रबन्ध पद्म और रवीन्द्र कविता कानन गद्य संग्रह हैं। उषा नाटिका भी उन्हीं की रचना है। अनामिका परिमल, गीतिका, तुलसीदास, कुकुरमुता, अणिमा, वेला आदि कविता संग्रह है। निराला पौरुषके कवि थे। उनके प्रगतिवाद का उदाहरण 'कुकुरमुता' कविता से मिलता है।

"खून खींचा खाद का तूने अशिष्ट,
डालपर इतरा रहा है कापिटलिस्ट।"

एक भिक्षुक का रूप देखिए।

"पेटपीठ दोनों मिलकर हैं एक,
चल रहा है लकुटिया टेक,
मुट्टी भर दाने को,
भूख मिटाने को,
मुँह फटी पुरानी झोली फैलाता,
दो टूक कलेजेके करता पछताता
पथ पर आता।"

इसी कविता का अन्तिम चित्र बडा ही कारुणिक है :-

"चाट रहे हैं जूटी पत्तल
वे कभी सड़क पर खड़े हुए।
और झपट लेने को उनसे
कुत्ते भी हैं अड़े हुए।

"जुही की कली" हिन्दी साहित्य की एक उत्कृष्ट अमूल्य निधि है। 'राम की पूजा' हिन्दी का अतिष्टेष्ठ खंड काव्य है। 'तुलसी दास' भी उन्हीं का एक उत्कृष्ट खंड काव्य है।

निरालाजी हिन्दी के पक्षपाती थे। इसलिए नहीं कि वे उत्तर प्रदेश के निवासी थे और हिन्दी में कविता करते थे। निरालाजी में राष्ट्रीय भावना का जोश कुछ कम नहीं था। वे हिन्दी के अमर कवि हैं। वे चिरस्मरणीय हैं।

# राष्ट्रीय एकता

जि. शिवप्रसाद, II U. C.

आजकल हम "राष्ट्रीय एकता" के बारे में बहुत सुन रहे हैं। हाल ही में भारत के बड़े-बड़े राजनीतिज्ञों, वैज्ञानिकों तथा शिक्षा-शास्त्रियों का दिल्ली में समावेश हुआ। उन्होंने राष्ट्रीय एकता की एक संस्था की स्थापना की। सचमुच, यह आजकल की एक समस्या है। इसी को सुलझाने का हमारे नेता प्रयत्न कर रहे हैं।

"राष्ट्रीय एकता" का मतलब यह है कि देश के सभी लोग मिलजुल कर रहें। इस उलझन के सुलझाव की इतनी जल्दी का कारण यह है कि हमारे नेता अभी इसे पहचान सके हैं। यह भी सच है कि भारत में एकता के न रहने से भारत उन्नति के शिखर पर चढना बहुत मुश्किल है। "राष्ट्रीय एकता" कहीं आसमान से नहीं गिरती और एक ही लपहें में प्राप्त नहीं हो सकती। सभी भारतीयों के हृदयों में एकता की आवश्यकता का पूर्ण रूप से अनुभव होवे, तभी यह संभव है।

विभिन्नता से बहुत नष्ट हैं। इससे 'एकता' नहीं होगी। हमारे देश की वृद्धि कुंठित हो जायेगा। फिर, सब लोगों को आवश्यक चीजें नहीं मिलती। विद्या आदि क्षेत्रों में देश पीछे पड जायगा। राजनीतिक कार्यों में भी धर्म और जात का अंतर मानने से, हमारा देश सर्वतंत्र स्वतंत्र देश नहीं कहा जा सकता। उद्योग-धंधों और विद्याक्षेत्र में धर्म और जात का भेद दिखाने से योग्य पुरुष पीछे रह जाते हैं और देश की उन क्षेत्रों में शक्ति और भी क्षीण होगी।

इसलिए आजकल भारत की केंद्रीय सरकार "राष्ट्रीय एकता" की स्थापना के लिए बहुत कुछ कोशिश कर रही है। पहले पहल

विद्या पद्धति में नवीनता ला कर 'एकता' बढाने की कोशिश की जा रही है। अगर बच्चों के नन्हे दिमागों में एकता की भावना प्राथमिक पाठशाला ओं में बैठ जाय तो उन में सहयोग भावना उत्पन्न होगी। वैसे ही बडे बडे महाविद्यालयों में। आज के शिक्षित लोग भारत के नवनिर्माण में भाग लेंगे। दूसरा तरीका यह है कि धर्म और जात की भेद भावना जनता के दिमाग से अदृश्य हो जाय। इस भेद के न रहने से सबको बराबर अवकाश मिलेंगे। तभी भारत सर्वतंत्र स्वतंत्र देश कहा जा सकता है। तीसरा मार्ग जिससे देश की उन्नति होवे वह यह सहयोग और सहकारी भावना बढे। सब लोग देश को सुसंपन्न बनाने में मिलजुल कर समाज का बल अधिक बनावे। भाषा-भेद, धन और जात का भेद या ऊँच-नीच भेद भाव को किसीके दिल में जम न रहे। जो भी काम करें, समाज-हित अपना लक्ष्य बनाकर करें।

एकता लाने का यह अर्थ नहीं है कि कोई बढ़ा बने और अन्य सभी उसके अनुयायी। ऊँच-नीच भेद भाव के लिए कोई जगह न रहे। क्योंकि, इस भावना से आपस में नफरत की बढने की संभावना है। दूसरों की जात या धर्म कुछ भी हो, हमें उनसे नफरत नहीं करनी चाहिए। कोई भी स्वेच्छा से किसी भी धर्म का अनुयायी बन सकता है। पर दूसरों को न हानि पहुँचावें। हमारे धर्मशास्त्र कहते हैं कि मानव सब भाई-भाई हैं। ऐसी ही भावनामानवों के आपसी व्यवहार की नींव बने। गाँधीजी यहाँ रामराज्य कायम करना चाहते थे। रामराज्य में सब लोग सब तरह से स्वतंत्र और सुखी हो सकते हैं। इसलिए हमारे भारत को रामराज्य बनाने के लिए हमें एकता की पहले आवश्यकता है। इसी 'एकता' से नवभारत का निर्माण हो।

# कवींद्र रवींद्र

वि० लक्ष्मय्या शेट्टी, III B. Sc.,

भारत-वर्ष संत-रत्नाकर है। महात्मा-बुद्ध, कवि-कुल तिलक कालिदास आदि इसी भारत-भूमि पर जन्मे हैं। जाति-पिता गान्धी और गुरुदेव रवींद्रनाथ ठाकुर १९-वीं सदी के दो महापुरुष थे। म० गान्धी ने भारत को दास्य शृंखलाओं से विमुक्त किया है। और रवींद्र ने भारत के एक सच्चे प्रतिनिधि के रुप में और संसार को विश्व बंधुत्व का संदेश दिया है। फ्रेंचतत्ववेत्ता रौमारोला के शब्दों में "गान्धी जी और रवींद्र रुपी दो महान् नदियाँ भारत-भूमि और उसके द्वारा सारी दुनिया को पुनीत करती हैं।

रवींद्र की प्रतिभा सर्वतोमुखी है। मुख्यत: वे एक श्रेष्ठ कवि हैं। उन्होंने एक हज़ार से ज्यादा कविताएँ और दो हज़ार से अधिक गीत रचें। उनकी ओजस्वनी लेखनी से निसृत "गीतांजलि" एक श्रेष्ठ तथा अमर काव्य-कृति है जिनकी गिनती विश्व की श्रेष्ठ काव्य-कृतियों में हो रही है। इसीसे उन्हें नोबेल पुरस्कार मिला तथा भारत का मान बढ़ा। "मेरी स्मृति तथा मेरे बचपन के दिन" 'माली', 'चंद्रकला', 'फल-संग्रह', कबीर के दोहे' आदि उनकी पद्य-रचनाये हैं।

गिताकार के रुप में तो शायद वे अद्वितीय हैं। "उनके गीतों में विरह, विषाद, विक्षेपग्रस्त मन का क्रंदन नहीं है, बल्कि उनमें अत्यधिक आशा, आह्लाद और आलोक की अमित आभा है। उनके गीतों में विश्वात्मा से विमुख आत्मा की अपने पुरातन विराट् रूप से एकाकार होने की उत्कंट आकांक्षा है।" उनके गीतों से विदित होता है कि कवि ने उस विश्वात्मा के चरणों में अपने को समर्पित करने के लिए ही गीतों का आश्रय लिया है। उनके शब्द पृथ्वी की

तरह प्राचीन, ऐतिहासिक तथा सुंदर हैं जो पृथ्वी के हृदय पर अविराम गति से बहता हुआ अद्भुत गीतों का एक मधुर झरना है। अपने जगमगाते अलंकारोंकी सहायता से सौंदर्य के प्रति अपने पाठकों को एक नई सहानुभूति दी है। पाश्चात्य लेखकों ने भी उनके गीतों की प्रशंसा की है। डब्लयू० वी० ईटर के शब्दों में, "रवींद्र की कविता की एक पंक्ति पढ़ना संसार के कष्टों को भूल जाना है।"

विश्व के सर्वोत्तम उपन्यासकारों और नाटककारों में भी उनकी गणना है। 'गोरा', 'विनोदिनी', 'घर और संसार' आदि उनकी गद्य रचनाये हैं। 'चित्रा', वाल्मीकि', 'त्याग' आदि उनके नाटक है। कहानी कार के रुप में उनका स्थान विश्व के ३-४ कहानीकारों में हैं। 'काबूलीवाला', 'क्षुदा पीड़ित पत्थर'तथा अन्य कहानियाँ" उनकी छोटी कहानियाँ हैं। समालोचक के रूप में भी उन्होंने ऊँची प्रतिभा का परिचय दिया। जिन लेखकों के विचार उनसे नहीं मिलते थे, श्री ठाकुर उनकी भी प्रशंसा करते थे और सहानुभूति रखते थे।

उन्होंने अपने साहित्य में पुरातन संस्कृति और आधुनिक विचारधारा का ठीक उसी तरह सामंजस्य स्थापित करने की चेष्टा की जिस प्रकार एक चतुर स्वर्णकार खरे सोने की अँगूडी में हीरे का नग जड़ता हैं। वे एक ओर भारत की पुरातन कुरीतियों का विरोध करते थे। और दूसरी ओर वे पश्चिम की कर्मनिष्ट प्रकृति का स्वागत भी करते थे। समस्त विश्व के अत्याचार और विरोध को नष्ट करके प्रेम और एकता की स्थापना चाहते थे। अपने इस महान् भावों की महानता के कारण ही वे एक भाषा के कवि होते हुए भी विश्व के कवि हो गये हैं।

रवींद्र के साहित्य में राष्ट्रीयता के भाव भी पर्याप्त प्रबलता से विद्यमान है। उन्हें वंग-विच्छेद के आँदोलन से विशेष सहानुभूति थी और सक्रिय रुप से भाग न लेकर भी वे सदा उस राजनैतिक आँदोलन का समर्थन करते रहे।

रवींद्र प्रकृति प्रेमी भी है। प्रकृति को चाव से देखा है। प्रकृति उनके जीवन का एक अंग है। किसी आलोचक ने उचित ही कहा है, "उनकी महानता अपनी सार्वलौकिक प्रकृति की अतिलोलुप-रमणीयासक्तता पर आधारित है जो की अनंत-विश्व के उपदेश को ग्रहण करती है।

लेकन में नहीं, संभाषण में भी गुरुदेव अद्वितीय थे। उनके संभाषण से जान पड़ता था कि किसी विश्व कोश को अत्यधिक मधुर भाषण शक्ति मिल गई है। जिसमें दो और महान् गुणों का सम्मिश्रण हो गया है - "एक कभी न क्षीण होनेवाला आशावाद और दूसरा कभी असफल न होनेवाला बल।"

रवींद्र एक उच्च कोटि के संगीतज्ञ भी है। शुरु में उनकी संगीत की शैली भारतीय थी, बाद में उन्होंने पश्चिमी संगीत का भी पुट दिया। उनकी यह संगीत-शैली 'रवींद्र संगीत' के नाम से विख्यात है।

रवींद्र एक उच्च कोटि के चित्रकार भी हैं। दस वर्षों में उन्होंने तीन हज़ार चित्र बना डाले। इन चित्रों की शैली उस समय की शैली से बिलकुल भिन्न है। उनकी चित्र रचना देखकर विदेशी चित्रकार भी चकित होते थे। 'श्री नंदलाल बस' जी के शब्दों में "उनकी चित्रकला में व्यंजना की नई प्रणाली है। उसमें शक्ति और ताजगी का बराबर महान् गुण है जो पुरातन को नवीन बनाता है।

यों हम देखते हैं "रवींद्र मौलिक ज्ञान का उपासक, महात्मा, धार्मिक सुधारक, चित्र-कार राजनैतिक तत्वज्ञानी, एक नहीं, किन्तु मानव जीवन का संक्षिप्त संग्रह है।"

ऐसे साहित्यकार आज हमारे बीच नहीं हैं। किंतु भूमि की तरह, चाँद की तरह, तारों की तरह उनकी दीप्ति प्रनल मूर्ति शोभा पाति रहेगी। पं० नेहरु जी के शब्दों में, "ओ! हृदय तो शून्य हैं, किंतु उनकी वाणी हमारे कानों में प्रतिध्वनित हो रही है और उनका प्रज्वलित नया संदेश हमारा पथ-प्रदर्शक नक्षत्र है।"

ANDHRA LOYOLA COLLEGE
LIBRARY
VIJAYAWADA